THE ANDHRA PATRIKA MADRAS.

విశాలాంధ్రయందు 21 కేంద్రములలో
ప్రజలు తండోపతండములుగ వచ్చి చూచుచున్నారు
యువవారి టింగ్ రంగా
దర్శకుడు బి. ఎ. సుబ్బారావు

ఆంధ్రపత్రిక

31823

అత్యుత్కృష్టమైన కిళ్ళీకట్టుగా ఉన్నది
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : మూరంపూడి సీతారాం
ఒక్కొక్క భాగము వెల 3 8 0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212 మద్రాసు-1

Regd. No. M, 1118 సంపుటం 39 సంచిక 69 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 9-6-1952 వెల 1 అణా హాఫ్ 0 1/2

ఆంధ్రజిల్లాల్లో నేరాలు అరికట్టడానికి పోలీసుశాఖ ప్రయత్నం

చైనా వెళ్లిన భారత సాంస్కృతికప్రతినిధులు

న్యూఢిల్లీకి రాక

న్యూఢిల్లీ, జూన్ 7: చైనాకుపోయిన 6 సాంస్కృతిక రాయబారవర్గం తిరుగు ప్రయాణంతో నేడు ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో తమ పర్యటనాను భవాన్ని గూర్చి ఒక ప్రకటన చేస్తూ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ చైనాప్రజల చైతన్యోత్సాహాలు, చైనాలో కన్పిస్తున్న సృజనాత్మక తత్వం కన్నూ, తమపాటి ప్రతినిధివర్గ సభ్యులను ముగ్ధులను చేశినట్లు వ్యక్తం చేశారు.

ఈ రాయబారవర్గ సభ్యులను పత్రికా ప్రతినిధులు వేరువేరుగా కలుసుకొని, మీ అనుభవం ఏమిటి? ప్రశ్నించినప్పుడు ప్రతిఒక్కరు తమ అనుభవాన్నంతా ఒక క్రమంలోకి తెచ్చేటప్పటికి రెండుమూడు రోజులు పడుతుందని అన్నారు ఆచార్య నరేంద్రదేవ్ నేను ఇప్పుడేమీ చెప్పను అదంతా పెద్దకథ అన్నారు.

ఈ పాయంత్రం చైనా కార్యాలయంలో విరికి [illegible] తుంది రేపు వీరు ప్రధాని [illegible] కలుసుకుంటారు

వొంగ లైసెన్సులు

ఢిల్లీ హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 7 దొంగమాటలు చెప్పి దిగుమతులకు లైసెన్సులు సంపాదిస్తే, అవి ఆ విషయాలు బయటపడినవెంటనే తరం రద్దుచేయబడగలవని దిగుమతి వ్యాపారులను హెచ్చరిస్తూ ప్రభుత్వ వారు నేడొక ప్రకటన చేశారు

కాశ్మీర్ రాష్ట్ర పతాకం

రాజ్యాంగపరిషత్తు నిర్ణయం

శ్రీనగర్, జూన్ 7 కాశ్మీర్ రాజ్యాంగపరిషత్తు నేడు ఎఱ్ఱనిజెండాను కర్ర నాకలి గుర్తుగలదానిని రాష్ట్ర పతాకంగా అంగీకరించింది పతాకంమీద ఈ గుర్తుకు అవల మూడు నిలువుగీతలు కూడా వున్నాయి

పూర్వం కాశ్మీర్ జాతీయ పరిషత్తు జెండా ఎఱ్ఱనిరంగుతో తెల్లని నాగలిముద్ర గలిపుండేది ఇప్పుడు అది ఈ విధంగా మార్చబడి రాష్ట్ర పతాకం క్రింద అంగీకరించబడింది

ఇన్స్పెక్టర్ జనరల్ సంజీవిగారి ప్రకటన

ప్రత్యేకజట్లు ఏర్పాటు: ఏలూరు పోలీస్ ఉద్యోగులతో చర్చలు

విజయవాడ, జూన్ 8 పశ్చిమగోదావరి కృష్ణా గుంటూరు నెల్లూరు కర్నూలు జిల్లాలలో, కట్టుదిట్టమైన ఛక్కిలో నానాటికి పెరుగుతున్న నేరాలను అరికట్టేనిమిత్తం స్పెషల్ పోలీసుజట్లును వారంరోజుల్లో ఆయా జిల్లాలందు యేర్పాటుచేస్తున్నామని ఇన్స్పెక్టరు జనరల్ టి జి సంజీవి గారు చెప్పారు

పై జిల్లాల్లో సాగుతున్న నేరాలను అరికట్టే ఉపాయాలు ఆలోచించడానికిగాను నిన్న ఏలూరులో పశ్చిమగోదావరి జిల్లాపోలీసు ఉద్యోగుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి సంజీవిగారు హాజరై తిరిగి మద్రాసు వెళ్లే సందర్భంలో యిచటికి వచ్చారు

పి టి ఐ

ఉత్తర జపాన్ తీరంలో సోవియెట్ విన్యాసాలు

టోకియో, జూన్ 7 జపాను ఉత్తర ప్రాంత లోవున్న కుషిరో పోలీసు ప్రధాన కార్యాలయంవారు ఉత్తర జపానుతీరాల్లో రష్యన్ లు నౌకా విమాన విన్యాసాలు జరుపుతున్నట్లు చెప్పడానికి తగిన సాక్ష్యం లేదని ప్రకటించారు

అయితే అదివరకు వీరు ఆ వార్తను చెప్పినట్లు ప్రకటించిన వార్తా సంస్థ మాత్రం ఈ విషయాన్ని అంగీకరించడం లేదు. జపాను ఉత్తర సముద్ర తీరాల్లో రష్యావాళ్లు మసలుతున్నారని ఈ సంస్థ అంటున్నది హోంబో మాయ్ ద్వీపం సావరంగా రష్యావాళ్లు తిరుగుచున్నట్లు పైపోలీసు వ్యవస్థ వారే పేర్కొన్నారు ఈ ద్వీపం జపానుదేఅయినా ఇప్పుడు రష్యా అధీనలో వుంది

హైద్రాబాదులో సంగీత పాఠశాల

—(o)—

నెల్లాఖరుకు ఆరంభం

హైదరాబాదు జూన్ 7: పోలీసు 51 వేల రూపాయల ఖర్చుతో హైదరాబాదు సంస్థానంలో పరికొత్తగా ఒక సంగీత నాట్య పాఠశాల ఏర్పడబోతున్నది ఈ నెలాఖరుకే అది ప్రారంభం కావచ్చునని కూడ అనుకొంటున్నారు అనువృత్తంకాని ఖర్చు కింద 20 వేల రూపాయలు ప్రతిత్యంవారు మంజూరు చేశారు

ఈకొత్తపాఠశాలలో హిందూస్తానీ కర్ణాటక సంగీతాలు రెండూ నేర్పుతారు అంతగాత్ర సంగీతాలు రెండూ ఉంటాయి భరతనాట్యమూ కథాకళి నాట్యము కూడ నేర్పుతారు వీటిలోయోగ్యతపత్రం పొందడానికి నిర్ణయించిన కాలావధి మూడేండ్లు యిది ఎంతమట్టుకు కొనసాగి జనాదరణ పొందుతుందో చూచుకొని పరవాలేదనిపిస్తేడిప్లొమాకోర్సులు కూడ ప్రారంభిస్తారు తదితర పాఠశాలలలో మామూలు చదువుకొనేవారికికూడ అవకాశముండుటకై పాఠశాల వేళలుఉదయం సాయంకాలాల్లో పెట్టుకొన్నారు

లాట్వియా ఉపప్రధాని బర్తరఫ్

స్టాక్‌హోం, జూన్ 7 సోవియెట్ లాట్వియా ప్రభుత్వ ఆరుగురు ఉపప్రధానులలో ఒకడైన కాంసాంటిన్ నోవికోవ్‌ను పదవినుంచి బర్తరఫు చేసినట్లు రేడియో ప్రకటించింది కారణమేమిటో చెప్పలేదు మరొక ఉద్యోగం ఇతడికి ఇవ్వనున్నట్లు మాత్రం రేడియో చెప్పింది

'రేషనింగు రద్దు నిర్ణయం సాహసోపేతమైనట్టిది'

మద్రాసుప్రభుత్వ నూతనవిధానం ఢిల్లీవర్గాల అభినందన

న్యూఢిల్లీ జూన్ 7 మద్రాసులో రేషనింగును తొలగించివేయడం చాలా ధైర్యం అవలంబించి తీసుకోబడినదర్య అని ఇచ్చట లాబీవర్గాలవారు వ్యాఖ్యానించారు

విషయ విదులయిన వారిని పరామర్శించగా మద్రాసులో రేషనింగు పాలక వరాన్ని అప్పుడే రద్దుచేయరని పరిస్థితులను పరిశీలించి అని ఇదువల్ల విషమించేటట్లు కనబడిన పక్షంలో వాటిని తట్టుకునే దుకు గాను తిరిగి రేషనింగును ప్రవేశ పెట్టగలరని చెప్పారు

కాంగ్రెసు కార్యదర్శి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మద్రాసు ముఖ్యమంత్రి ప్రకటించిన ఈ కొత్త విధానాన్ని అభినందించారు ప్రస్తుత దేశలో ఆహార [illegible] తి బాగుపడ్డది ప్రభుత్వం అధీ [illegible] ధాన్యం బాగా నిల్వ వుంది అం[illegible]నును తొలగించడానికి [illegible]దను అని చెప్పక తప్పదు [illegible]ఈ రద్దు చేయడంలో కొంత [illegible] పోలేదు అయినా పైపరిస్థితిని మద్రాసు ప్రభుత్వం చర్య సవ్యమైనదని వ్యక్తం అవుతుంది అని ఆయన అన్నారు

కాంగ్రెసు కార్యవర్గ సభ్యులలో కొంత మంది కాంగ్రెసు అధ్యక్షుణ్ణి ఈ విషయాన్ని గూర్చి సమాలోచించి యితర రాష్ట్రాలలో గూడా ఇట్లా జరిగేటట్లు మాడివలసి దని కోరగలరని యిచ్చట భావించబడుతున్నది ఆహార ధాన్యాల విషయ లో యెక్కువ దారిద్ర్యగా వున్న మద్రాసులోనే రేషనింగును యెత్తివేసినప్పుడు, ఇతర రాష్ట్రాలలో రేషనింగును అంటిపెటుకు కూర్చోడంలో అర్థంలేదని వీరు వాదిస్తున్నట్లు తెలుస్తున్నది

పార్లమెంటు సభ్యుల్లో ఒక్క కమ్యూనిస్టులు తప్ప తక్కిన అన్ని పారీలవారు రాజాజీ ఈ చర్యనుగూర్చి హర్షాన్ని వెల్లడించారు శ్రీ అనంతశయనంఅయ్యంగారు ఈపనియెప్పుడో జరగవలసిందని అన్నారు శ్రీమతి సుచేత కృపాలానీ ఇటీ పనిచేసి చూసినంతమాత్రంతో కలేప్రయోజనం ఏమీ లేదని అన్నారు శ్రీ సుందరయ్యమాత్రం ప్రభుత్వ ఈ రద్దు ఏ డ్డను చి అనుసరించిన ఆహార విధానంలో ఇమిడివున్న గందరగోళానికి ఇది పరమావధి అని వ్యాఖ్యాని చారు

పూనాలో శ్రీ ఎన్ బి భాగవత్ కార్ 78 వ జన్మదినోత్సవ సందర్భంలో మాట్లాడుతూ జనసంఘ నాయకుడు డా॥ శ్యామ ప్రసాద్ ముఖర్జీ మద్రాసు ముఖ్యమంత్రి ఈ చర్యను గూర్చిన ప్రకటిని తెచ్చారు మద్రాసుప్రభుత్వం తీసుకున్న ఈ చర్య సరియైనదిగావుంది అయితే ఈ దొగడాపుల్లు లాభం చేయాలన్న ఆశలు పెరగకుండా ప్రభుత్వం తగిన కట్టుదిట్టాలు చేయాలి ప్రజలకుఖరీగా ఆహారం అందుబడి అయ్యేటట్లు చూడాలి అని అన్నారు

రాజసాహి ఆహారమంత్రి శ్రీ భోగిపాల్ పాండ్యా మద్రాసులో ఆహార ధాన్యాలమీద కంట్రోలును తొలగించడాన్నిగూర్చి హర్షాన్ని వెలిబుచ్చారు మద్రాసులో కమ్యూనిజంను అరికటడానికి రాజాజీ ప్రయోగించిన అస్త్రాలలో ఈ రేషనింగు రద్దు ఒకటి అని ఆయన అన్నారు

సౌరాష్ట్ర ఆహారమంత్రి శ్రీ జి బి ఓజా నిన్న ఈరేషనింగు రద్దునుగూర్చి మాట్లాడుతూ ఈవిషయంలో మద్రాసును తక్కిన అన్నిరాష్ట్రాలను మించి సౌరాష్ట్రం ముందుఅడుగు వేసిందన్నారు మధ్యప్రదేశ్ అధికారవర్గాలవారు మద్రాసు ఈవిషయంలో తమ అడుగుజాడల్లో నడుస్తున్నదని భావిస్తున్నారు

మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన ఈవిధానంయొక్క ఖలితాలను చూశాగాని యూ పి ప్రభుత్వం ఎట్టి చర్యను గాని ఈవిషయంలో అవలంబించదని ఆరాష్ట్రం అధికారవర్గాలవారు అంటున్నారు.

ధాన్యం కంట్రోల్ రద్దుకు రాష్ట్రంలో సర్వత్ర హర్షం

సివిల్ సప్లయిలశాఖ క్రమంగా తగ్గే అవకాశం

మదరాసు జూన్ 7 - రాష్ట్రంలో ఆహారధాన్యాలమీద కంట్రోళ్లు రేషనింగ్‌ను రద్దుచేస్తూ శ్రీ రాజగోపాలాచారిగారు చేసిన సాహసకార్యమునకు అబాల గోపాలం సంతోషిస్తున్నారు

ఎవరో కొద్దిమంది కమ్యూనిస్టులు మినహాకి సామజూర్ ప్రజాపార్టీ ప్రతిపక్షంతోసహా రాజకీయ నాయకులు యావన్మంది ఆలస్యంగా జరిగినా తెలివైనపని చేశారని హర్షిస్తున్నారు.

ఈ చర్యవలన శ్రీ రాజగోపాలాచారిగారు ప్రజాభిమానాన్ని చూరగొనటమేగాక కిసాన్ మజూర్ ప్రజాపార్టీ పంథుటనను బలహీనం చేయగలరని రాజకీయ పరిశీలకులు అన్నారు

పోలీసు రేషనింగ్ ఉద్యోగులరయం లేకుండా కావలసిన తవియ్యమును ఇష్టంవచ్చినచోట కొనుక్కోవచ్చని ప్రతివారు పీడవదిలి పోయిందని సంతోషించారు

బ్లాక్‌మార్కెటు వర్తకులు రేషన్ దుకాణదార్లు పైనికోద్యోగులు కంట్రోళ్ల సిబ్బందికి చెందినవారుమాత్రం తమనిర్ణయ పట్ల అసంతృప్తిగా వున్నారు

మచి [illegible]నుండి గత వారం రేషన్ దు[illegible]ములలో బియ్యం వాడకం 20 టన్నులనుండి ఒకటన్నుకు పడిపోయినట్లు రిపోర్టులు వచ్చాయి

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎకె గోపాలన్ ఈ చర్యదంగచాటుగ నిల్వచేసే వారికి లాభించి వాడకందార్లకు ఇబ్బంది అవుతుందని అన్నారు

శనివారంనుండి ధాన్యసేకరణను నిలుపుచేస్తూ వుత్తర్వులు జారీ అయ్యాయని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యము తెలియజేశారు రాజగోపాలాచారిగారి రేడియో ప్రసంగంలో ప్రకటిచిన నిర్ణయాలకు అనుగుణముగా జిల్లాలకు వుత్తర్వులు జారీకి సిద్ధగా వున్నాయని కూడా ఆయన అన్నారు

సివిల్ సప్లయిశాఖ ఉద్యోగుల భవిష్యత్

ఎనిమిది సవత్సరాలు ఆహార సేకరణ పథకిణీలకు బాస్యత వహించి సుమారు 12 వేలమంది ఉద్యోగులు రు 1½ కోటి ఖర్చు అయ్యే సివిల్ సప్లయిలశాఖవారు ఈనాటకం చివరి ఘట్టం ప్రదర్శనమునకు తయారు అవుతున్నారు ఈకార్యక్రమ లోము దు దెబ్బతినేది సేకరణఉద్యోగులు కలెక్టరు ఆఫీసుల్లో రెవెన్యూశాఖలోని సివిల్ సప్లయి శాఖవారికి కొతకాలం వరకు మామూలుగనే పని వుంటుందనీ క్రమేపీ తగింపు జరుగుతుందనీ తెలుస్తున్నది

ప్రభుత్వ నిర్ణయ వల్ల ఇంకో ఫలితం ఏమన ఇతవరకు తరుగు జిల్లాల (రాయలసీమతో సహా) లో అమ్మబోవున్న చౌకధాన్య డిపోలను ఎత్తివేస్తారు వీనిని వెంటనే ఎత్తివేస్తారో లేదా మూడు నాలుగు వారాలమీద ఎత్తివేస్తారో ఇంకా తెలియలేదు చట్టబద్ధగా రేషనింగు అమల్లోవున్నచోట ప్రస్తుతపు రేషన్ దుకాణములలో నూటికి 70 లేక 80 వరకు మాత్రమే చౌకధాన్య డిపోలువుంటాయి

ఒకప్రాంతంలో వుంటూ మరొక ప్రాంతి లో భూములున్నవారు జిల్లా కలెక్టరు ఇచ్చే పర్మిటుమీద వ్యవసాయకంకోసం కలెక్టరు నిర్ణయించిన పరిమితిలో బియ్యం తెచ్చుకోవచ్చని అధికారవర్గాలలో విచారించగ తెలిసింది

రేషనింగ్ కంట్రోళ్ల తదుపరవన ధరలు పెరగవని ఒక తజాపూరు మిరాశీదారు అభిప్రాయపడాడు

శ్రీ ఎన్ జి రంగాగారి హర్షం

మదరాసు జూన్ 7 కృషక్ లోక్‌పారీ నాయకుడు శ్రీ ఎన్ జి రంగాగారు శ్రీ సి రాజగోపాలాచారిగారు కంట్రోళ్లను రేషనింగ్ రద్దు చేసినందుకు సంతోషించి రాజగోపాలాచారిగారి ఈగొప్ప చర్యవల్ల కృషిక్ లోక్‌పార్టీ రాజగోపాలాచారిగారితో సహకరించటం ఎమరించబడిందని అన్నారు

ఇంకా కంజాకా కిట్టు తెప్పారు.

'ఆదిమజాతులను మనం ఆత్మీయులుగా భావించాలి'

ఢిల్లీసభలో నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, జూన్ 7 కొండజాతుల సమస్యలనుగూర్చి చర్చించడానికి ఈవేళ యిక్కడ ఏర్పాటుచేయబడిన సమావేశంలో ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఉపన్యసిస్తూ, కొండజాతులకు నిజమైన సేవచేయాలంటే వారికన్న మనం అధికులమనే అహంభావాన్ని విడిచిపెట్టి వారితో సమానస్థాయిలో ఆత్మీయులవలె వ్యవహరించటం అవసరం అని హెచ్చరిక చేశారు

"సాగరకుల మనుకు సేమనం ఆదిమవాసులనుచూసి నేర్చుకోవలసింది ఎంతైనా వుంది అనుక్రమంగా వస్తున్న వారి ఆచారాలను సంప్రదాయాలను రూపుమాపి వారిపై మన జీవిత విధానాన్ని బలవంతంగా విధించటం చాలా పొరపాటు ఆవిధంగా చేయటం వారి అభివృద్ధికిగాక వినాశానికే హేతువుఅవుతుంది నిజానికి నాగరికులమైన మనకంటే పర్వతులైన ఈ ఆదిమవాసులే అనేక విషయాలలో మెరుగు అనిపిస్తారు

ఆదిమవాసులలో వున్న క్రమశిక్షణ నాగరక జాతిలో నూ కనిపించదు

శౌర్య పాటవాలకు జవసత్వాలకు ముందువారి పేరుచెప్పి తర్వాతనే మరి వర్ణనా చెప్పాలి ఈ అన్నిలక్షణాలకు తోడు వారిలో ప్రజాస్వామ్య తత్వం ప్రకృతిసిద్ధంగా జీర్ణించివుంది నాగరికులకు వారు వ్యాపారతత్వం బలిసిపోయిన వర్తమాన నాగరక సమాజంలో నివసించటం కంటే ఆరణ్యాలలో పర్వతాలలో తరలిపోయి ఆదిమవాసులమధ్య జీవించటమే శ్రేయం అనిపిస్తోంది.

స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారస్థులు నిర్మించిన మన ప్రస్తుత నాగరకత చిరకాలం నిలిచివుంటుం దనుకోవటం పొరపాటు ప్రపంచలో శాశ్వతంగా నిలిచేనాగరకత అంటూ ఏదైనా వుంటే అది ఈ ఆదిమవాసుల నాగరకతేఅని నా అభిప్రాయం వారిఆటలూ వారి పాటలూ వారి జీవితోత్సాహం అడూ ఆడూ లేకుండా అనంతయుగాలనుండా ప్రవహిస్తూనేవుంటాయి దురదృష్టవశాత్తు నాగరక జాతులలో ఈజాడు వ్యాపారతత్వం ప్రబలిపోయి జీవితం నిరానందమయంగా తయారైనది, మన పౌరధర్మ ఎపాసనా తంత్రం నశించిపోయింది, అకృత్రిమములైన ఈ ఆదిమవాసులతో సహచరించి మనం తిరిగి ఈ లక్షణాలన్నిటినీ అలవర్చుకోవలసి వుంది" అని పండిట్ నెహ్రూ ఉద్బోధించారు ఆదిమవాసుల యెడ తనకి అనురాగం అభిమానం ఇప్పుడు కొత్తగాపుట్టుకు వచ్చినవి కావనీ, తనకు చిన్నతన నుంచీకూడా వీరంటే చాలా ఆకర్షణవుండేదనీ చెబుతూ, పండిత నెహ్రూ ఆదిమవాసులకు కల్లాకపటం తెలియదు కోపంవస్తే పోట్లాడుకొని బుర్రలు గూడా వేగలగొట్టుకుంటారు ఇట్లా ఒకరిని ఒకరు చంపుకోవటం మంచిదని నేను అనటంలేదు కాని నాగరక సమాజంలోవలె తోటివారి హృదయాలను మనస్సులను రాచి రంపాలపెట్టేకంటే ఇలా ఒక్కసారిగా బుర్రలు పగలకొట్టుకోవటమే కొంత శ్రేయం అని నా అభిప్రాయం"

ప్రపంచంలో ఈజాడు అనేకదేశాలు తమ జీవిత విధానాన్ని ఇతర దేశాల మీద ఇతర జాతులమీద బలవంతంగా విధించడానికి ప్రయత్నిస్తున్నాయనీ, ప్రస్తుతం వీర్పడివున్న అంతర్జాతీయ వివాదాలకు అన్నిటికీ ఇదే మూలకారణం అని పండిత నెహ్రూ అన్నారు

అనంతరం హోంశాఖామంత్రి డా॥ కె ఎన్ కట్జూగారు ప్రసంగిస్తూ కొండజాతి ప్రజలకు విద్య వైద్యం రాళ్ళపోళ్ళ సౌకర్యాలు మంచినీటి వసతులు ఈనాలుగు ముఖ్యంగా కల్పించవలసి వుందనిఅన్నారు ఆదిమవాసులలోనుంచి శుభ్రతలకుగాని కళాభిరుచికిగాని కొరతలేదు వ్యవసాయ పనిముట్లు ఎరువులు సప్లయి చేస్తే కొండజాతిప్రజలు కూడా నేద్యం పాగి చుకొని స్వయంపోషకత్వం సాధించడానికి వీలవుతుంది కొండజాతి ప్రజలకు జరగవలసిన సహాయం కార్యక్రమ సాధ్యమైనంతవరకు అధికార సంస్థల పరంగానే నిర్వహించాలని ఆయన సూచించారు కొండజాతి ప్రజలలో క్రమముగా దేవనాగరలిపిగాని రాళ్ళపోతే పరిసర రాష్ట్రప్రజలు ఉపయోగించే బెంగాలీ ఒరియాలాంటి ఇతర లిపులుగాని ప్రవేశపెట్టి విద్యాభ్యాసానికి కృషి చేయాలని ఆయన హెచ్చరించారు

రాష్ట్రపతి రాజన్‌బాబు ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ జూన్ 7 భారత దేశంలోని రెండుకోట్ల ఆదిమజాతి ప్రజల సమస్యలను పరిశీలించి వారి అభివృద్ధికి మార్గాలను అన్వేషించే నిమిత్తం నేడిక్కడ నిపుణులు సమావేశం ప్రారంభమయింది మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశానికి ఆటవికజాతుల ప్రతినిధులు మానవజాతి శాస్త్రజ్ఞులు వివిధ శాసనసభల్లోనూ ఉన్న ఆటవికజాతి సభ్యులు 200 మంది హాజరైనారు హోంమంత్రి డా॥ కటూ అధ్యక్షతన సహచరగా రాష్ట్రపతి రాజెన్‌బాబు ప్రధాని నెహ్రూ ప్రారంభోపన్యాసాలు చేశారు

దేశంలో ఇటువంటి సమావేశం

(2-వ పేజీ చూడుడు)

'పశ్చిమరాజ్యాలను లొంగదీసే ప్రయత్నాన్ని రష్యావిరమించదు'

జాగ్రత అవసరమని ట్రూమన్ హెచ్చరిక

స్ప్రింగ్‌ఫీల్డు, జూన్ 7: అధ్యక్షుడు ట్రూమన్ ఈ వేళ యిక్కడ హాజరైనసభల సమావేశంలో ఉపన్యసిస్తూ రష్యా యీ సంవత్సరం పాశ్చాత్య రాజ్యాలను మడలగొట్టి లొంగదీసుకోవడానికి తాను చేయగల ప్రయత్నాలన్నీ చేసి తీరుతు దని అన్నారు ఈ ఏడు ఎలాగూ అమెరికా అధ్యక్షుడదనికి ఎన్నికలు జరగబోతున్నాయి త్వరలో కే కొత్త ప్రభుత్వం ఏర్పడుతుండగడా అని ప్రస్తుత ప్రభుత్వం ప్రాలుమాలడానికి వీలులేదు

ఎన్నికలు జరుగుతున్నాయనే కారణంచేత రష్యా మనమీద ధయతలచి మానుకోదు పైపెచ్చు యీ అదను చూసుకొని బలప్రదర్శనల ద్వారా మనలను వీలైనంత మడలగొట్టడానికే అధిప్రయత్నిస్తుందని నాఅభిప్రాయం

కొరియాలో ఐక్యరాజ్యాలక్షేమ కమ్యూనిస్టులతో యెక్కువ విమానబలం వున్నట్లుగా ఇటీవల కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు ఉత్తర కొరియాలో విమానబలం విషయంలో ఐక్యరాజ్యాలపై పైచెయ్యి అవడానికి సందేహంలేదు ఉత్తర కొరియా ఉత్తర పరిహద్దువద అనగా యాలూనదివద మాత్రం మన విమానాలు ఏకచ్ఛత్రాధిపత్యం పొగిం పలేకపోతున్నవి కాని అక్కడగూడా మన విమానబలం ముందు కమ్యూనిస్టులబలం లొచ్చేవని" ఆయన అన్నారు అమెరికా విమానబలం ఇటీవల చాలా అభివృద్ధి అయిందని చెబుతూ ట్రూమన్ ఉదాహరించి వివరాలను వెల్లడించాడు -

రెండేళ్ళ క్రిందట అమెరికా విమానాలలో 400 000 మంది సిబ్బంది మాత్రమే వుండేవారు ఇప్పుడీ సంఖ్య 1000 000 కు పెరిగింది అదీగాక విమానాలసంఖ్య 9000 నుంచి 15000 కు పెంచబడింది అని ఆయన వెల్లడించారు

ఢిల్లీలో ధాన్యంధరల తగ్గింపు

రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రహ్మప్రకాశ్ ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 8 ఈనెల 15 వ తేదీనుంచి రేషన్ గోధుమలూ పిండి చిల్లరధరలు మణుగు 1 కి రూ 19 6 0 రూ 20 10 0 నుంచి రూ 16 4 0 రూ 17 8 0 కు తగిపోతాయని ఢిల్లీ ముఖ్యమంత్రి బ్రహ్మప్రకాశ్ గారు నేటి పత్రికాప్రతినిధుల సమావేశలో వెల్లడించారు రేషన్ పరిమాణం 12 ఔన్సులు అట్లాగే ఉంటుందనీ అయితే గోధుమలూ పిండీ 9ఔన్సులు మాత్రమే తీసుకోవలెననీ, మిగిలిన 3 ఔన్సులూ ముడిధాన్యం రూపంలో తీసుకోవచ్చుననీ ఆయన చెప్పారు

ఉస్మానియా పై అధ్వర్యం. హైద్రాబాదు ముఖ్యమంత్రికి ప్రధాని నెహ్రూ లేఖ

హైదరాబాదు జూన్ 7: ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కేంద్రం తీసుకొనే విషయమై ప్రజలు చాలా వ్యతిరేకులుగా ఉన్నారని హైదరాబాదు ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు పంపిన విజ్ఞప్తికి ప్రధాని నెహ్రూనుంచి జవాబువచ్చినట్లు తెలుస్తున్నది

ఆ జవాబులోని అవలు విషయమేమిటో ఇదమిత్థంగా తెలియలేదుకాని ఉస్మానియాను కేంద్రం తీసుకొని హిందీని బోధనాభాష జేయడి వల్ల సంస్థాన ప్రజలు చాలామేరు కలగగలదని నెహ్రూగారు ఆ దులో తెలిపినట్లు చూచాయగా తెలిసింది ఉత్తరాదికి దక్షిణాదికి సంస్కృతి పెంపొందించుటకు ఒక కేంద్రవిశ్వవిద్యాలయం కలిగిన గౌరవంకూడ హైదరాబాదుకు ఉంటుందని నైతం నెహ్రూగారు అందులో అన్నట్లు తెలుస్తున్నది. (స్వ వి)

బొంబై, బెంగాల్ రాష్ట్రాల్లో రేషనింగ్‌రద్దుసాధ్యంకాదు

రాజాజీ నూతనవిధానం ఫలప్రదం కాగలదని కేంద్రమంత్రి కిద్వాయ్ ఆశాభావం

కలకత్తా జూన్ 8 పశ్చిమబెంగాలు బొంబాయి వంటి ఆహార ధాన్యాల తీవ్రంగా కొరవపడివున్న రాష్ట్రాలలో రేషనింగు రద్దుచేయడం పడదేమోనని కేంద్ర ఆహారమంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయ్ నేడిచ్చట పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

మద్రాసులో ఈ పదతిని రద్దుచేయడాన్ని గూర్చి మాట్లాడుతూ అది చాలా సాహసోపేతమైన కార్యం అని రాజాజీవంటి సమర్థుడైన పరిపాలకుని చేతులో ఈ విధానం జయప్రదంగా పనిచేయగలదని తాను ఆశిస్తున్నానని కిద్వాయ్ ఈరోజు దర్బారులో అన్నారు

ఈ సంవత్సరం దేశంలో ఆహార పరిస్థితి బాగుపడుతుందనిగూడా ఆహారమంత్రి ఆశిస్తున్నారు ఇందుకు కారణం జరిగిన అయిదు సవత్సరాల కన్నా ఈ ఏడు మిగులు రాష్ట్రాలలో పంట అధికంగా పండి వుండటమేనని ఆయన అన్నారు

రాయలసీమప్రాంతాన్ని గూర్చి మాట్లాడుతూ అక్కడ ఆహార లేక వచ్చింది కాని [illegible] ఈ పోక డ చేత వచ్చినటిదని కిద్వాయి విశదం చేశారు అయితే ఇప్పుడు వానలు కురిశాయి గాబట్టి పనులులభించి జనానికి తిరిగింజలు కొనుక్కొనే డబ్బు లభించగలదని ఆయన చెప్పారు

బాల సుధ
శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్స్
రాజమండ్రి.

భూపత్ అప్పగింతకు ఢిల్లీ ప్రభుత్వ యత్నం

కరాచీలోని భారత హైకమిషనర్‌కు ఆదేశం

న్యూఢిల్లీ జూన్ 7 బందిపోటు ముఠానాయకుడు గజదొంగ అయిన భూపత్ ను సౌరాష్ట్ర ప్రభుత్వపు కస్టడీకి అప్పగించమని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కూటపరుసకు అడగవలసిందిగా కరాచీలోని ఇండియన్ కమిషనరు ఆదేశింపబడినట్లు నేడిక్కడ తెలిసింది.

భారత పాకిస్తాన్ ప్రభుత్వాలకూ ముఖ్యుడు ఇటువంటి నేరస్థుల అప్పగితప్పదు ఏమీలేదు అట్టి అప్పగితప్పదనా జరిగితే అది అప్పగింతగా స్నేహధర్మంమీద జరగవలసిందే

జైలు మార్పు

కరాచి, జూన్ 6 ఇటువలనే ఇక్కడ అరెస్టయిన సౌరాష్ట్రం పోలీసు సింహస్వప్నం భూపత్ ను సింధు నదిగడ్డలో ఎక్కడోఉన్న మార్పూరుఖాన్ జైలుకు మార్చారు పాకిస్తాన్‌లోకి అక్రమంగా ప్రవేశించి పండుకూ, లైసెన్సులేకుండా తుపాకి ఉంచుకోవడం అతనిని ఇతనితోపాటు అరెస్టయిన వారినీ తర్పార్కర్ జిల్లా జైలులో విచారణ చేస్తారట.

కరాచిలో బందిపోటు దొంగ భూపత్ అరెస్టు

సౌరాష్ట్రానికి మహా సంతోషకరమైన వార్త

కరాచీ జూన్ 6 సౌరాష్ట్రప్రజలకు గడగడలాడించిన బందిపోటు దొంగ భూపత్ ను సింధు పోలీసులు ఖుక్కడ్ అరెకు చేశారు తత్తణిపట్టి ఘుచ్చిన వారికి 50 000 రూపాయలు యిస్తామని సౌరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి వుండెను సింధులో దొక్కడికో అతణ్ణి తీసుకువెళ్లారు తతనియుశాలోని వారు ముగురు ఇదివరకే అరెస్టయ్యారు కిక్కడకారికోసం సింధు కరాచీ పోలీసులు వెతుకుతున్నారు అరెస్టయినప్పుడు భూపత్ గడ్డాన్ని పెట్టుకొని వుండెనని లైసెన్సు లేని తుపాకి కలిగివుండెనని తెలుస్తున్నది పర్మిట్ లేకుండా పాకిస్తాన్‌లోనికి ప్రవేశించినందుకు లైసెన్సులేని తుపాకి కలిగివున్నందుకు ఆరెస్టు అరెస్టు చేశారు

భూపత్ అరెస్టు సౌరాష్ట్రప్రభుత్వానికి ప్రజలకు మహా సంతోషం కలిగిస్తున్నదని రాజకోట వార్త తెలుపుతున్నది భూపత్ వల్ల దొక్కడు ఆపద మూడుతుందోనని భయపడుతున్న సౌరాష్ట్ర ప్రజలు యిప్పుడు నిర్భయంగా వుండవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ ఢేబర్ గాడ్గిల్ అన్నారు ఈ గజదొంగ అరెస్టుపట్ల సంతోషాభిమానత్రి సడాడ సంతోష్టం వెలిబుచ్చుతూ ఆతని పట్టి వేయడంలో సింధు పోలీసులు చేసిన సహాయాన్ని ప్రశంసించారు.

సౌరాష్ట్రమునకు సింహస్వప్నంగా నుండిన భూపత్, మొదట మోటారు డ్రైవరుగా వుండెను రెండేండ్ల క్రిందట బందిపోటు దొంగగా మారాడు సౌరాష్ట్రంలో 79మందిని సౌరాష్ట్రం ప్రక్కను బొంబాయిరాష్ట్ర లోని అమ్రేలి జిల్లాలో ఇంకా అర్గురిని అతడు చంపాడు భూపతు అతని దొంగముఠా సౌరాష్ట్రంలో 75 ఇండ్లపై దోపిడీలు చేశారు. బొంబాయిరాష్ట్రంలో మరికొన్ని బందిపోట్లుచేశారు 1950 సం॥ములో అతడు కొంతకాలము సౌరాష్ట్రాన్ని వదలి గుజరాత్‌లో బందిపోట్లు నేరాలు గత మేలో సౌరాష్ట్ర కచ్ సింధు అధికారులు సహకారమై అతని పట్టివేసే కృషిని తీవ్రంగా సాగించాలని తీర్మానించారు 'భూపత్ ను ఇక్కడికి తీసుకొని రాగలుగుతామని ఆశిస్తున్నాను అని హోం మంత్రి అన్నారు

అమెరికా 100 కోట్ల డాలర్ల సహాయపథకం

పొల్పు ప్రయత్నం

న్యూయార్కు, జూన్ 7 : అమెరికా ప్రభుత్వంచేత ఇండియాకు పాలుగల్గేమీద 100 కోట్ల డాలర్ల ధన సహాయం ఇప్పు చగల రులకై ఇండియాలోని అమెరికన్ రాయబారి ఛార్ బాల్స్ చతుర్వర్ష సహాయ కార్యక్రమ ఒకటి తయారుచేశాడని ఆయన లేపు పోవవార నాడు వాషింగ్టన్‌కు రాగానే అమెరికా అధ్యక్షుణ్ణి విదేశాంగ శాఖోద్యోగులకు కాంగ్రెసులోని వివిధపక్షాల నాయకులకు కలుసుకొని వారికి ఈ కార్యక్రమం లన్నిటి అవశ్యకత గురించి వచ్చిచెప్పడానికి ప్రయత్నింపగలమని తెలుస్తున్నది

బొంబైనగరంలో కత్తిపోటు సంఘటనలు

బొంబాయి జూన్ 7 మధ్య బొంబాయిలోని డంకర్ రోడ్డులో నేటి సాయంత్రం ఒక కత్తిపోటు సంఘటన జరిగింది అక్కడే మొన్న రక్త తేదీ నాటిరాత్రి పెద్దకొట్లాట జరిగిది ఈ రోజే ఇంతకుముందు మరి మూడు కత్తిపోట్లు సంఘటనలు జరిగినట్లు తెలిసింది కల్లోలిత ప్రాంతాలలో ఉదయం సంచి గస్తీదళాలు పెచబడినాయి 6 వ తేదీవాడు జరిగిన కొట్లాటలో మరణించినవారి సంఖ్య ఇప్పుడు అయిదుకు పెరిగి పోయింది గాయపడిన ఇద్దరూ అస్పత్రిలో మరణించారు.

కొజీదీవి ఖైదీల పలాయన ప్రయత్నం

బాష్పవాయు బాంబుల ప్రయోగం

కొరియా, జూన్ 7: పారిపోవడానికిగాను కోజీ కేంద్రంలో యుద్ధ ఖైదీలు త్రవ్వుకొన్న కలుగుదారులను తవ్వివేద్దామని సమితి సైనికులు చేసున్న ప్రయత్నాన్ని అరికట్టడానికిగాను కమ్యూనిస్టులు తగ ఆవరణలకు కప్పిన రుప్పట్లను వారిచేతనే తీయించేందుకుగాను నేడు బ్రిటిష్ సైనిక భాష్పవాయు పూరితశైవున్న చేతి బాంబులను కమ్యూనిస్టుల మధ్యకు విసిరారు.

కోజీ ద్వీపానికి నేడు బ్రిటిష్ వైస్ మార్షల్ ఎ. పి. శాపీర్, సుప్రీం కమాండర్ జనరల్ క్లార్క్ సూచనను పురస్కరించుకొని వచ్చారు. ఈయన శాకనుగూర్చి వ్యాఖ్యానిస్తూ, ఇక కోజీసు యుద్ధఖైదీలను అల్ప అల్ప వరాలుగా విడదీయడానికి గట్టి ప్రయత్నం జరుగుతుందని, ఇందుకు ఆ ఖైదీలు సహకారం చూపినా, చూపకపోయినా అది జరిగితీరేటట్లు కన్పిస్తున్నదని అభిజ్ఞులు అంటున్నారు.

కొరియా యుద్ధవిరమణను గూర్చి పాన్‌మున్‌జాన్‌లో జరుగుతున్న సమాలోచనలు నేడు గూడా మామూలు ధోరణిలోనే నడిచాయి. సమితి ప్రతిపాదనలను కమ్యూనిస్టులు ప్రతిఘటించారు. అతర్వాత సమితిప్రతినిధులు బయటకు వచ్చి వేసారు. తిరిగి జూన్ 11 జాకా సమావేశం జరగదని, ఈ సోపల కమ్యూనిస్టులు కోరితే, అందుకు తమకు అభ్యంతరం ఏమీలేదని వీరు చెప్పారు.

పాన్‌మున్ జాన్‌పై సమితి సేనల కాల్పులు

కమ్యూనిస్టు ప్రతివిధుల ఆరోపణ

టోకియో, జూన్ 6: ఐక్యరాజ్య సైన్యాలు పేల్చిన శతఘ్నిగుళ్లు పాన్‌మున్ జాన్‌లోపడి 8 గురు పౌరులు గాయపడ్డారని కమ్యూనిస్టు ప్రతినిధులు నిన్నటి రోజున ఆరోపణచేశారు. ఈ ఆరోపణనుగురించి దర్యాప్తు జరిపి వివరగలమని ఐక్యరాజ్య సైన్యాల ప్రతినిధులు కమ్యూనిస్టులకు నేటి సమావేశంలో హామీఇచ్చారు.

కమ్యూనిస్టులు తాము పట్టుకొన్న యుద్ధఖైదీలలో 65 వేలుగుండ్ల సర్లను ఖైదీల జాబితాలో చేర్చలేదనీ, వీరి ఆచూకీ కమ్యూనిస్టులు తక్షణమే తెలియజేయాలనీ, ఐక్యరాజ్య ప్రతినిధి మేజర్ జనరల్ బిలియస్ హారిజన్ పాత్రికేయులకు చెప్పాడు.

ఐక్యరాజ్యాలవారు తాము పట్టుకున్న యుద్ధఖైదీలందర్నీ వేరుగా ఆగ్రహాలతో ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమకు తిరిగి అప్పగించివేయాలని కమ్యూనిస్టు ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను మేజర్ జనరల్ హారిజన్ నిరాకరించారు. యుద్ధ విరమణ రాయబారాలు చాలా విషమావస్థలో పడ్డాయని, స్థూలదృష్టిగా జాతీయపక్ష ఈవేళ వ్యాఖ్యానించింది. కొరియా యుద్ధ విరమణ రాయబారాలలో ఆస్ట్రేలియాకు తగినంత ప్రాతినిధ్యం లభించేటట్లుచూడాలని పోలిసుస్థానాయకుడు డా॥ పార్టర్ ఇవాట్ ఆస్ట్రేలియాపార్లమెంటులో ఈవేళ హామీఇచ్చారని వేశారు.

ఉత్తర కొరియాలో ఈవేళ ఐక్యరాజ్యసమితి జెట్ విమానాలకు కమ్యూనిస్టు మిగ్ విమానాలకు పోరాటంజరిగి 7 కమ్యూనిస్టు విమానాలు ధ్వంసం అయినాయి. ఉత్తర కొరియా విమానవిధ్వంసక శతఘ్నులు 6 ఐక్యరాజ్య విమానాలను కూల్చివేసినట్లు మరి నాల్గింటికి కొద్దిగా దెబ్బ తగిలినట్లు, టాస్ ఈవేళ వెల్లడిచేసింది.

స్థిరాస్తి స్వాధీనం

కొత్త ఆర్డినెన్సు

మదరాసు, జూన్ 7 స్థిరాస్తిని అధికార పూర్వకముగా కోరుటకు సంబంధించిన అధికారములను పాడిగిస్తూ గవర్నరు ఆర్డినెన్సు జారీచేశారు. ఈ ఆర్డినెన్సు జూన్ 6 తేదీ అసాధారణ గెజెటులో ప్రకటితమైంది.

ఈ ఆర్డినెన్సు స్థానేచట్టం చేయుటకు ఒకబిల్లు. అసెంబ్లీలో ప్రతిపాదించబడి వారిచే నియమించబడిన సెలెక్టు కమిటీ కొద్ది సవరణలతో బిల్లు నుఆమోదించి యున్నారు, ఇంతలో అసెంబ్లీ సమావేశం రద్దు అయింది. అసెంబ్లీ మరల 27 న సమావేశమౌతోంది. పైన ఉదహరించిన ఆర్డినెన్సుకు జూన్ 18 తో కాలదోషం పడుతుంది కనుక వెంటనే ఆర్డినెన్సు జారీచేయవలసి వచ్చిందనీ సెలెక్టు కమిటీవారు ఆమోదించిన బిల్లుకు ఈ ఆర్డినెన్సుకు తేడా ఏమీలేదనీ, దానికి రాష్ట్రపతి ఆమోదం లభించిందనీ ఉద్దేశ్యములు కారణముల వివరణలో తెలియజేయబడింది.

డాక్టరు పట్టాభి

మదరాసు, జూన్ 8 : డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు న్యూఢిల్లీ నుండి ఇవ్వాళ ఉదయం వచ్చారు.

ఆచార్య రంగాగారు

ఆచార్య రంగాగారు నిన్న సాయంత్రం ఎక్స్‌ప్రెస్ లో ఇక్కడికి వచ్చారు.

నందికొండ ప్రాజెక్టు సులభసాధ్యత

ఒంగోలు సభలో ప్రసంగాలు

ఒంగోలు, జూన్ 6: నందికొండ ప్రాజెక్టు కమిటి సభ నిన్న నిక్కడ సర్రం మల్లయ్యగారి అధ్యక్షతన జరిగింది. స్థానిక పోషలిస్టుపార్టి సంఘాధ్యక్షుడు దేవర బాలిరెడ్డిగారు ప్రాజెక్టు కమిటి ఆశయములు వివరించారు. మల్లయ్యగారు నందికొండ ప్రాజెక్టు నిర్మించినచో ఆరులక్షల ఎకరములు సాగుయగునని, ఆంధ్రదేశంలో 2 చిన్న గ్రామములకు, హైదరాబాదులో 16 గ్రామములకు నష్టము కలుగవచ్చునని. యిందులకగు నష్టపరిహారము కృష్ణా-పెన్నారు ప్రాజెక్టుకు యివ్వవలసిన నష్టపరిహారమునకంటె చాలా తక్కువని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆంధ్రులకు, తద్వారా దేశ ఆహార పరిస్థితికి చక్కబరచుటకును, ఎంతయు అవసరమనీ, వెంటనే భారత ప్రభుత్వము పనికి పూనుకొనవలెననీ అన్నారు. ధారాగోపాలశాస్త్రిగారు యీ విషయంలో అన్ని పార్టీలవారు మృదయపూర్వకముగా సహకారము చేయవలెనన్నారు.

ప్రాజెక్టుకమిటి అధ్యక్షుడు కోనూరి కన్నయ్యగారు, ఈ ప్రాజెక్టు విషయంలో యిప్పటివరకు జరిపిన కృషిని వివరించుచూ, అన్ని రాజకీయ పార్టీల వారిసహకారము అవసరమనిఅన్నారు.

పంచవర్షప్రణాళికలో నందికొండ ప్రాజెక్టును చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వంవారిని, ప్లానింగు కమిషనువారిని కోరుచునూ, ఆర్థిక సాంకేతిక శాఖ పరిస్థితులదృష్ట్యా, కృష్ణాపెన్నారు ప్రాజెక్టు దర్యాప్తులను నిలిపివేయవలెననీ, అందుకు యింకనూ ఖర్చుపెట్టవలదనియు, కేంద్ర రాష్ట్రప్రభుత్వము"ను కోరుతూనూ తీర్మానించారు. నందికొండ ప్రాజెక్టువల్ల కొమ్ము ప్రాంతము, మధ్య ఆంధ్రదేశము సాగుకువచ్చుటయేగాక, కొమ్ము ప్రమాదాలు తొలగుననియూ, ఈ మొదలగు లాభ ప్రాజెక్టువలె నందికొండ ప్రాజెక్టును, మద్రాసు ప్రభుత్వమునుండి కేంద్ర ప్రభుత్వము తీసుకొని ప్రారంభించవలెననీ, యీ విషయంలో ఆలస్యం కూడదనీ, గుంటూరు, కృష్ణా, నెల్లూరు, కర్నూలు జిల్లాలవారు ఈ ప్రాజెక్టు సందర్భంలో అభివృద్ధిపన్నుగ అధికారులు ఆడుగగానే చెల్లించుటకు తయారుగా నున్నారని, కేంద్ర ప్రభుత్వంవారికి తెలియజేయుచూ కూడా తీర్మానించారు.

ఫ్రెంచియూనియన్‌లో ఉండే పద్ధతిపై ట్యునీషియాకు 'స్వపరిపాలన'

పారిస్, జూన్ 6: అయిదు సం॥లలో ట్యునీషియాకు ఫ్రెంచి యూనియన్‌లోఉండే పద్ధతిమీద స్వపరిపాలన ఇచ్చే విషయమై ఉభయప్రతినిధులు కలిసి ఒక పథకాన్ని తయారు చేశారని ఫ్రెంచి అభిజ్ఞవర్గాలు నేడు తెలియజేస్తున్నారు. అంటే ఈవిధ్వాటుకింద రక్షణ, విదేశాంగ విధానాలు ఫ్రాన్స్ అధీనంలోనే ఉండగలవు. ట్యునీషియా సుల్తాను ఒక ఫ్రెంచి జాతీయుడిని విదేశాంగ మంత్రిగానూ, మరొక ఫ్రెంచి జాతీయుడిని సర్వసేనానిగానూ నియమించాలనికూడా ఈ పథకం నిర్దేశిస్తున్నది.

ట్యునీషియాలో ఫ్రెంచి రెసిడెంట్ జనరల్ జర్నల్ హోట్ క్లోక్, ప్రస్తుత ట్యునీషియన్ ప్రధాని సలాఉద్దీన్ బఖూష్‌కలిసి ఈ పథకాన్ని తయారుచేశారనీ, దీనికి సుల్తాన్ ఆమోదిస్తున్నాడనీ తెలుస్తున్నది.

ఈ పథకంలో ఇచ్చిన అధికారాలను ట్యునీషియన్ మంత్రులు మీరిపోకుండా కనిపెట్టి ఉంటేనిమిత్తం ఒక ఫ్రెంచి జాతీయుడి అధ్యక్షతన ఒక ఫ్రెంచి - ట్యునీషియన్ కమిషన్ ఏర్పాటు చేయబడుతుందట.

గోల్డు కోస్టు సమస్య; బ్రిటన్ ఆలోచన

అక్రా, జూన్ 6: బ్రిటిష్ కామన్వెల్తులోఉండే పద్ధతిమీద బ్రిటిషు పశ్చిమాఫ్రికా వలన అయిన గోల్డు కోస్టు కోరుతున్న కోరికను బ్రిటిషు ప్రభుత్వం త్వరలోనే పరిశీలిస్తుంది. దీని విషయమై గోల్డుకోస్టు ప్రభుత్వం ప్రతిపాదనలు తయారు చేసిన మీదట సంప్రదింపులు జరుగుతవి. బ్రిటిషు వలసమంత్రి లిటిల్‌టన్ ఈమధ్యగోల్డు కోస్టుకు వెళ్లినప్పుడు, ఆ ప్రభుత్వ మంత్రులు ఈకోరికను తెలియజేశారు

చీరాల పుగాకు ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

చీరాల, జూన్ 7 : కార్మికులకూలి తగ్గించినందుకునూ, యిదివరలో సమ్మె చేసినప్పుడు తీసివేసిన కార్మికులు కొందరిని మేనేజిమెంటువారు తిరిగి పనిలో చేర్చుకోనందుకునూ, అసమ్మతినూచకంగా చీరాలలోని ఇండియన్ లీఫ్ టోబాకో డెవలప్‌మెంటు పుగాకు కంపెనీలోని 5 వేల మంది కార్మికులు నిన్న ఉదయంనుంచీ బైఠాయింపు సమ్మె సాగిస్తున్నారు.

నోటీసు యివ్వకుండానే కార్మికులు యీ సమ్మె ప్రారంభించినట్లు తెలుస్తున్నది. సమ్మెను త్వరలోముగింపు చేయడానికి మేనేజిమెంటువారికి, కార్మిక ప్రతినిధులకు మధ్యరాయబారాలు జరుగుతున్నవి

చర్మకార సంఘ ఆర్థిక అభివృద్ధికి సూచనలు

రాష్ట్రసంఘ కేంద్ర కౌన్సిలు సమావేశం తీర్మానాలు

విజయవాడ, జూన్ 4: ఆంధ్ర రాష్ట్ర చర్మకారసంఘ కేంద్రకౌన్సిలు సమావేశం ఈ 1-వ ఇక్కడ డి. కాంతయ్యగారిఅధ్యక్షతను జరిగింది. సంఘ నిబంధనావళి, భావికార్యక్రమములను గురించి దీర్ఘచర్చలు జరిపిన పిదప ప్రాథమిక సభ్యత్వ రుసుము ఒక్కఅణా మాత్రమే వుండాలనీ, అర్హతాసభ్యత్వ రుసుము ఒక్కరూపాయి వుండాలని నిర్ణయించారు. జిల్లాకు ఒకరు చొప్పున జీతములేని అర్గనైజర్లను నియమింపవలెననీ చర్మకారసంఘ సానుభూతి సహాయులతో ఎన్నికలో గెలిచినవారు సంఘానికి ఆర్థికంగా తోడ్పడవలెననీ, సూచింపబడినది. చర్చలలో డి. శాస్త్రి జె. ఆదాం, బి. వీరయ్య, వి. శిఖామణి పి. ప్రకాశరావు, పి. రాజరత్నం గారలు పాల్గొన్నారు.

కాంతయ్యగారు సహకార పద్ధతులపై తోళ్ళపరిశ్రమను నడిపే విధానాన్ని గురించి విపులంగా వివరించి, జాతి, మత, రాజకీయపైమమ్యాలు లేక ప్రతివారును సంఘాభివృద్ధికి తోడ్పడాలని హెచ్చరించారు. కార్యదర్శి మల్లెపూడి రాజేశ్వరరావు (ఎం. ఎల్. ఎ.) ఆర్థికాభివృద్ధి నిమిత్తం సభ్యులందరూ కనీసం తిఖుతిమగ్రామములో సైనాపీల్లు లేబరు సహకారసంఘాలను పరపతి సంఘాలను, బహుప్రయోజన సహకారసంఘాలను స్థాపించాలని హెచ్చరించారు.

హరిజనుల్లో హరిజనులని పిలువబడుతున్న చర్మకారుల (మాదిగలు, ఆదరంభ తీయులు)లో నుండి కాపన పథకం ఎన్నికైన వారిలోనుండి ఒకరిని మద్రాసు మంత్రివర్గంలోకి తీసుకోవలెననీ, మద్రాసురాష్ట్ర గౌరవ హరిజన వెల్ఫేర్ అధికారు పదవికి యీసారి ఒక చర్మకారుని నియమించవలెననీ, చర్మపరిశ్రమను గురించి ధర్యాప్తు చేయడానికి నియమించిన కమిటీలో ఆంధ్రలోని చర్మకారులలో నుండి ఒకరిని నియమించి ముఖ్యంగా అనేక తోళ్ళపాములు మూసివేయబడిన ఏలూరు, విజయవాడ పట్టణాలలో దర్యాప్తు చేయవలెననీ, తోళ్ళకార్మికుల బాగోగుల నభయటకు ప్రత్యేక లేబర్ ఇన్‌స్పెక్టర్లను నియమించవలెననీ, నేడు అమల్లోవున్న హరిజన వెల్ఫేర్ కమిటీలను వెంటనే రద్దుచేసి చర్మకారులకు సరియైన ప్రాతినిధ్యం ఇస్తూ, వాటిని పునర్నిర్మాణం చేయవలెననీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

తూర్పు గోదావరిజిల్లా మండపేటలో ఈ 22-వ జాలగవరాష్ట్ర మహాసభ జరుపుటకును, అధ్యక్షుడుగా హైదరాబాదు హరిజనమంత్రి శంకరరావుదేవుగారినిన్నీ ప్రారంభకులుగా మద్రాసు విద్యా, హరిజన శాఖామంత్రి డా॥ ఎం. వి. కృష్ణారావుగారినిన్నీ కోరుతూ ఆహ్వానించారు.

చర్మకారుల కష్టసుఖాలను ప్రభుత్వానికి నివేదించుటకు విన్నవించడానికి 18 మంది సభ్యులతో ఒక రాయబార వర్గం నియమించారు.

రష్యాతో పశ్చిమ రాజ్యాల విభేదాలు

న్యూయార్కు, జూన్ 7: శాంతి సంరక్షణార్థం అవసరమైతే జోసెఫ్ స్టాలిన్‌నుకూడా కలుసుకోడానికితాను సిద్ధంగా వున్నానని, జనరల్ ఐసెన్‌హోవర్ ఈవేళ యిక్కడ అన్నాడు. అధ్యక్షుడుగా ఎన్నికైతే స్టాలిన్‌తో మీరు సమావేశం జరుపుతారా అన్న ప్రశ్నకు ఐసెన్‌హోవర్ పై విధంగా జవాబిచ్చాడు. కాని ఈ ప్రపంచ శాంతి సంరక్షణ సమస్యమగూర్చి చర్చించడానికి యింకా అనేక ఇతర మార్గాలు వున్నాయనీ, సుఖాముఖి సమావేశం అంతే ప్రయోజనకారి కాకపోవచ్చుననే ఆయన అన్నారు. అమెరికాకు ప్రస్తుతం ఏయే దేశాలయితే ముడిసరుకు సప్లయిచేస్తున్నాయో, ఆ దేశాలు రష్యావైపుకు మొగ్గకుండా చూడటం అవసరం అని ఆయన అన్నారు.

స్వామి సీతారాం పరిస్థితి: మాట్లాడలేనంత టినీరసం

భీమవరం, జూన్ 8: స్వామి సీతారాం ఆరోగ్యస్థితి యేమీ కుదుటపడలేదు. ఇవాళ మరీ నీరసించి ఉన్నారు. మాత్రం సాఫీగా రావడంలేదు. మూత్రనాళంద్వారా చెడు పదార్థాలు విశేషంగా వెలువడుతున్నవట. ఇవాళ నీళ్లు పుచ్చుకోవడానికికూడా అయిష్టంగా ఉన్నారు. మాట్లాడే స్థితిలో లేరు. రేపటి సత్యాగ్రహంమట్టుకు వ: గోదావరి జిల్లాబోర్డు సభ్యుడు బొగ్గు జోసెఫ్‌గారె, నాయకత్వం వహించినడుపుతారు.

వైద్య పరీక్ష

భీమవరం, జూన్ 7: ఆంధ్రరాష్ట్ర సాధనకై స్వామి సీతారాం ఉపవాసదీక్ష ప్రారంభించి యివాళటికి 14 రోజులైంది. డాక్టర్లివాళ స్వామీజీని పరీక్షచేసి, ఆయన ఆరోగ్యస్థితి ఎవిధంగానుండలేదని, యింకా నాలా నీరసంగా ఉన్నారని, కొద్దిగా మగతగూడా కమ్ముకొందని ప్రకటించారు. మూత్ర విసర్జన సాఫీగా జరగడం లేదు. రక్తపోటు చాలా క్షీణించి ఉన్నది. మొత్తంమీద స్వామీజీ ఆరోగ్యస్థితి చాలా ఆందోళనకరంగానే ఉన్నది.

60 మంది రాయలసీమ సత్యాగ్రహులు

సత్యాగ్రహం చేయడానికి సిద్ధంగా ఉన్నామనీ తేది నిర్ణయించమని, రాయలసీమ నుండి 60 మంది జాబితా ఒకటి స్వామీజీకి చేరింది.

స్టేట్స్ కాన్సిల్ సభ్యుడు పైడా వెంకటనారాయణగారు ఢిల్లీ నుంచి తిరిగివచ్చి స్వామీజీని దర్శించారు. స్వామి సీతారాం పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉన్నదని, ఆంధ్రరాష్ట్రం విషయమైలోగా కాంగ్రెసు ప్రభుత్వం యిచ్చిన వాగ్దానాలను నెరవేర్చి వెంటనే చర్య తీసుకోవడం అవసరమని, ఆంధ్రరాష్ట్రం విషయంలో విస్పష్టంగా ప్రభుత్వం తనవైఖరిని ప్రకటించకుండా జాప్యం చేస్తే ఆంధ్రులలో అసంతృప్తి యినుమడించడం తథ్యమని, స్వామి సీతారామదీక్ష సత్యాగ్రహోద్యమం స్వరాష్ట్రం విషయమై ఆంధ్ర ప్రజాభిప్రాయమేలాఉన్నదీ తెలుసుకోడానికి నిదర్శనమని, వెంకటనారాయణగారు రిపబ్లిక్ అధ్యక్షుని ప్రధాన మంత్రికి తంతి పంపారు. కడప వాస్తవ్యులు తిరుమల వెంకటయ్యగారు వారిజట్టులో, యీ జాతీయ సత్యాగ్రహం చేస్తున్నారు.

పి. టి. ఐ. విలేకరి యిలా వ్రాస్తున్నారు: స్వామి సీతారాం భీమవరంలో త్యాగరాజ భవనంలో ఉపవాసదీక్ష కొనసాగిస్తున్నారు. ప్రతినిత్యం కొద్దిమంది స్త్రీలు సహా 80 మంది అనుచరులు ఆయనచుట్టూ ఉంటారు. గాంధీజీ సేవాగ్రామంలోవలె ఉదయము సాయంత్రము ప్రార్థనలు జరుగుతున్నాయి. రామధున్, గీతము, పవిత్రమతి గ్రంథాలలో కొన్ని అధ్యాయాలు పఠనము జరుగుతుంది. భవనంలో స్వామీజీ అనుచరులు కొందరు రోజూ నూలు పడుకుతున్నారు. ఆయన అనుచరులలో అనేక రాజకీయపార్టీలవారున్నారు. కాని యింతవరకూ యేఒక్క రాజకీయపార్టీగూడా, అధికారికత్వా, స్వామి సత్యాగ్రహోద్యమంలో చేరడంగాని ఉద్యమాన్ని బలపర్చడంగాని చేయలేదు. స్వామీజీ ఆప్తమిత్రులు ఒక డజనుమంది, కొందరు విద్యార్థులు, భీమవరం దంపతులు భూపతిరాజు సుబ్బ తాతరాజు బంగారయ్యగారలు-పిరియావత్ సత్యాగ్రహబలం. ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ చేయడం, ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరపండని, ప్రభుత్వోద్యోగులకు విజ్ఞప్తిచేయడం-యిదియంతవరకూ జరుగుతున్న సత్యాగ్రహం తరహా.

సుబ్బాతాతరాజుగారు, ఆయన భార్య-బుధవారంనాడు యీ ఉద్యమానికి అంకురార్పణ చేసి, అనేక ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పికెటింగ్ చేశారు. పోలీసులు యేమీ జోక్యం కల్పించుకోలేదు. ఆమరుసాటినుంచి, విద్యార్థిజట్టు ఒకటి, పూడిపెద్ది సుబ్బారావుగారు (శ్రీకాకుళం) యిదే తరహాలో సత్యాగ్రహం చేశారు.

స్వామి సీతారాం ప్రారంభించిన సత్యాగ్రహంపట్ల ప్రజలలో ఉత్సాహమేమీ కన్పించడంలేదు. ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రిపబ్లిక్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ గారలు భాషాప్రాతిపదికపై విషయమై తుది నిర్ణయానికి తీవ్రంగా ఆలోచిస్తున్నారని సమాచారం తెలిసిన తరువాతనైనా, సత్యాగ్రహోద్యమానికి, ఉపవాసదీక్షకు స్వామీజీ వాయిదావేస్తే బాగుండేదని, భీమవరం ప్రజలు భావిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర సమస్యపై ఎన్నో ఉపన్యాసాలు, తీర్మానాలు జరిగినా ప్రయోజనం శూన్యమైనందున, ప్రభుత్వంపై నైతికంగా వత్తిడి తెచ్చేందుకు యీ ఉపవాసం సంకల్పించానని స్వామీజీ అన్నారు.

ఇప్పటికి రెండువారాలు గడిచింది. చాలా నీరసస్థితిలో ఉన్నారు. త్యాగరాజభవనం ముందుహాలులో పడకకుర్చీలో పడుకొని ఉంటున్నారు. రోజుకు ఒకపర్యాయం చిటికెడు ఉప్పుకలిపిన నిమ్మరసం తప్ప ఆహారం లేదు మరీ అవసరమైతే తప్ప ఎవరితోను మాట్లాడడంలేదు. ఇంతవరకు 7 పౌనులు బరువు తగ్గినట్లు తెలుస్తున్నది.

సత్యాగ్రహం భీమవరంలో ఒకనెల రోజులపాటు జరుగుతుందని, ఆంధ్రరాష్ట్ర స్థాపకసంఘకార్యదర్శి నేతి వెంకటాచలపతిగారన్నారు. స్వామీజీ ఉపవాసదీక్ష జూన్ 16 న విరమిస్తారు. ఆపైన, అక్కడ కొందరు ఉపవాసదీక్షలు పాటిస్తారు.

పోషలిస్టు-ప్రజాపార్టీల విలీనావకాశం

ఆచార్య కృపలానీ ప్రకటన

లక్నో, జూన్ 7. అఖిల భారత కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ అధ్యక్షుడు ఆచార్య జె. బి. కృపలానీ ఈవేళ యిక్కడ ఉత్తరప్రదేశ్ కె. ఎమ్. పి. వార్షిక సమావేశంలో వుపన్యసిస్తూ, సోషలిస్టు కె. ఎమ్. పి. పార్టీలను రెంటినీ కలిపి ఒకే రాజకీయ పక్షంగా సంఘటితి పరచాలని సోషలిస్టులు తమకు ప్రతిపాదన చేసినట్లున్నదానిమీద తాను కె. ఎమ్. పి. కేంద్ర కార్యవర్గం ఈ విషయాన్ని గురించి చర్చించి త్వరలోనే ఒక నిర్ణయానికి రాగలదని సమాధాన మిచ్చినట్లున్నా వెల్లడి చేశారు.

కేంద్ర కార్యవర్గం ఈ ప్రతిపాదనను పరిశీలించేముందు రాష్ట్ర కె. ఎమ్. పి. పార్టీల అభిప్రాయాలను కూడా తెలుసుకోవలసిందనీ, కాబట్టి ఈ విషయమై సభ్యులు తమ అభిప్రాయం ఏమిటో తెలియజేయాలనీ ఆయన అర్థించారు. సోషలిస్టుపార్టీకి కె. ఎం. పి. పార్టీకి సిద్ధాంతరీత్యా విభేదాలు ఏమీలేవు. గాంధీజీ నిర్దేశించిన మార్గాలే ఉభయ పక్షాలకు శిరోధార్యం. సోషలిస్టులుకూడా మనలాగే ప్రజాస్వామ్య వాదులు; పరిశ్రమలను కేంద్రీకరించాలని మనమూ కోరుతున్నాం; వారూ కోరుకున్నారు. అని ఆయన తమ ఉభయపక్షాలకు గల సారూప్యాన్ని వివరించారు. పార్లమెంటులో కమ్యూనిస్టులలోగాని మిత్రవాదులతోగాని కె. ఎమ్. పి. సహకరించదని ఆయన పునరుద్ఘాటించారు. మద్రాసు రాష్ట్రంలో, కె. ఎమ్. పి. కమ్యూనిస్టులతో కలిసి జెయింట్ ఫ్రంటు ఏర్పాటుచేసిరిందంటే అందుకు కొన్ని ప్రత్యేకమైన కారణాలు ఉన్నాయి. అక్కడ కాంగ్రెసు పార్టీ వేసిన ఎత్తులకు ఎదురెత్తుగా కె. ఎమ్. పి. ఈ పద్ధతికి దిగవలసివచ్చింది. కాంగ్రెసుపార్టీ తనకు ఆత్యధిక సంఖ్యాబలం లేకపోయినప్పటికీ ఇతర పార్టీలతో సహకరించనని మొరాయించటంవల్ల ఎవరూ ఎవరితో కలవక పోతే గవర్నరు పరిపాలన తప్పనిసరి అయేట్టు వుండటంవల్ల కె. ఎమ్. పి. కమ్యూనిస్టులతో చేతులుకలిపింది. అని ఆయన అన్నారు. అమెరికావద్ద ఇండియా కొలదిగా డాలర్ల సహాయంతీసుకోవటం ఇండియా ప్రతిష్ఠకు హానికరమనీ, ఇండియా కాటస్థాన్ని శంకించడానికికూడా ఇందువల్ల అవకాశం ఏర్పడుతున్నదనీ ఆయన విమర్శించారు. కాంగ్రెసు తాను లోగడచేసిన తీర్మానాలను వాగ్దానాలను అమలుజరపకపోయినట్లయితే, దేశం త్వరలోనే కమ్యూనిస్టుల అధీనమైపోగలదనిఆయన హెచ్చరిక చేశారు.

విజయవాడ వేరుశనగ పుగాకు మార్కెట్

విజయవాడ, జూన్

రేడియో

జూన్ 10 మంగళవారం

[illegible]

[illegible] 6.30 [illegible] 7.30 [illegible] 8.30 [illegible] 10.40 [illegible] 1.50 [illegible] 2 [illegible] 3.30 [illegible] 4 [illegible] 5 [illegible] 6 (గా [illegible]) 6.30 [illegible] 7.30 [illegible] 8 [illegible] 9 [illegible] 9.30 [illegible] 10.15 [illegible] 10.30 [illegible] 11.30 [illegible] 12.30 [illegible] 1.30 [illegible] 2.10 [illegible] 3 [illegible] 4 [illegible] 5.30 [illegible] 6.10 [illegible] 6.30 [illegible] 7.15 [illegible] 7.30 [illegible] 8.15 [illegible] 8.30 [illegible] 9.35 [illegible] 10.30 [illegible]

కృష్ణాజిల్లాలో గ్రామాభివృద్ధి కృషి

జిల్లా గ్రామాభ్యుదయ సంఘ సమావేశంలో సమీక్ష

మూజివీడు జూన్ 3: కృష్ణా జిల్లా గ్రామాభ్యుదయ సంఘ సమావేశము [illegible] 28 వ తేదీ ఉదయం మూజివీడు తాలూకా యనమదల గ్రామంలో కృష్ణాకాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. శ్రీనివాసన్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశమునకు చాలమంది జిల్లా ఉద్యోగులు గౌరవ సభ్యులుగా త్రియంతులు. గోవిందరాజు రామచంద్రరావు యెక్కువ సుబ్రమణ్యం జిల్లాబోర్డు అధ్యక్షుడు కాకాని వెంకటరత్నం మొదలగువారు హాజరైనారు.

జిల్లా గ్రామాభ్యుదయాధికారి శ్రీ వి. సత్యనారాయణ రావుగారు గత సమావేశము నుండి యిప్పటివరకు జరుగుచున్న సంఘ కార్యక్రమాలను వివరించినారు. [illegible] మొక్కలు నాటుటకు రూ. 500/- లు మంజూరు చేశారు. జూలై నెలలో ఫీల్డు డెమోలో జరగబోవు ఒలి పిక్ పోటీలకు భారత ప్రభుత్వ ప్రతినిధులుగా డా. డెమాండ్ రాజగోపాలరావు, తుళ్ళూరి రావు మరియు సేతురామకృష్ణగార్లను నిర్ణయించినట్లు తెలియజేశారు.

[illegible]

గుడివాడ పురపాలక సంఘ సమావేశం

వీధులలో మొక్కలు నాటడానికి రూ. 500/-లు మంజూరు

గుడివాడ జూన్ 3: ఈ పురపాలక సంఘం మొన్న కోగంటి వెంకటరత్నం గారి అధ్యక్షతన సమావేశమై [illegible] వీధులలో మొక్కలు నాటడానికి రూ. 500/- లు మంజూరు చేయుట [illegible] ఆమోదించారు. పురపాలక సంఘ న్యాయవాదిగా అట్లూరి భర్త్రారావు చౌదరిగారిని నియమించారు. మునిసిపల్ ఉద్యోగులకు [illegible] కామేశ్వరరావు [illegible] సంఘ కార్యదర్శి [illegible] కృష్ణమూర్తి [illegible] కృష్ణారావు [illegible] రాజగోపాలరావు [illegible] తీర్మానాలు [illegible]

విజయవాడ వద్ద దొంగసారా కాపు

12 మంది అరెస్టు; సారా తయారుచేసే పరికరాలు స్వాధీనం

విజయవాడ జూన్ 5: నిన్న [illegible] గ్రామములో పాలా [illegible] ఎదురుచూస్తున్నారని సమాచారము తెలియగానే డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు [illegible] కృష్ణస్వామి [illegible] ఆర్ [illegible] సంఘటనలు వ్యక్తిగత [illegible] మహమ్మదీయ [illegible] ప్రచార చేస్తున్నారని [illegible] యులు ఏజాతి ఫలమతములకు [illegible] అమాయకమైన సామాన్య ప్రజలు [illegible] అందరూ [illegible] నుండి రక్షించాలని హెచ్చరించారు. [illegible] ప్రభుత్వ [illegible] ఉద్యోగులు [illegible] కార్యక్రమ [illegible] కోరారు. [illegible]

గుంటూరులో మత తత్వ ప్రేరేపణ

శాంతి సంఘంవారి సభలో తీర్మానాలు

గుంటూరు జూన్ 3: [illegible] అధ్యక్షతన [illegible] బలరామయ్య [illegible] ఈ పటణములో [illegible] ఈ [illegible] ప్రచార [illegible] ఆఫీసర్లు కృష్ణస్వామి [illegible] [illegible] సంఘటనలు [illegible] [illegible] మహమ్మదీయ [illegible] ప్రచార చేస్తున్నారని [illegible] యులు ఏజాతి ఫలమతములకు [illegible] [illegible] అమాయకమైన సామాన్య ప్రజలు [illegible] [illegible] నుండి రక్షించాలని హెచ్చరించారు. [illegible] [illegible] ఈ మత తత్వము [illegible] [illegible] [illegible]

కావలెను

గుంటూరు జిల్లాబోర్డువారి యాజమాన్యమున నడుపబడుచున్న హిందూ మహమ్మదీయ ప్రాథమిక పాఠశాలలందు పనిచేయుటకుగాను తెలుగులోను, ఉర్దులోను, సెకండరీ గ్రేడు, హయ్యరుగ్రేడు, టి టి సి లను పొందినవారు తెరు దరఖాస్తులను ది 25-6-52 తేదీలోగా యీ ఆఫీసుకు చేరులాగున పంపగోరడమైనది అప్లికేషన్ ఫారము నకు గుంటూరు జిల్లాబోర్డుఫండుకు ఒక రూపాయి చెల్లించవలయును

యస్ వీరయ్యచౌదరి,
ప్రెసిడెంటుకుగాను
జిల్లాబోర్డుఆఫీసు, గుంటూరు 5-6-52

మద్రాసు కార్పొరేషను డ్రాప్టుస్కీము ప్రచురణ నోటీసు

(బ్రాకెట్ ప్లానింగ్ నిబంధనల 43-వ నిబంధన క్రింద)

దిగువ షెడ్యూలులో వివరింపబడిన ప్రదేశమునకు మద్రాసు కార్పొరేషను కౌన్సిలుచే తయారుచేయబడిన డ్రాఫ్టు స్కీము రివక్ బిల్డింగ్సులో మ్యునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డుమీద 2-6-1952 తేదీన ప్రచురింపబడినదని ఇందుమూలముగ ప్రకటించడమైనది

అన్ని ఎంక్లోజర్లు, పటముతో సహా డ్రాఫ్టు స్కీమును మద్రాసు, పార్కు టౌన్, రిపన్ బిల్డింగ్సు నందలి మ్యునిసిపల్ ఆఫీసులో, ఆఫీసు వేళలయందు ఉచితముగ తనిఖీ చేసికొనవచ్చును డ్రాఫ్టు స్కీము, పటము కాపీలు రిప్పన్ బిల్డింగ్సు నందలి మ్యునిసిపల్ ఆఫీసులో దిగువ ధరలకు అమ్మకమునకు లభించును —

ఎగ్మూరు హారింగ్టన్ రోడ్డు ప్రదేశపు డ్రాఫ్టు బ్రాకెట్ ప్లానింగ్ స్కీము	రు 2-8-0
స్కీము పటము	రు 2-0-0
మొత్తము	రు 4-8-0

ఈ డ్రాఫ్టు స్కీమువలన లాభనష్టములు పొందు వారెవరుగాని దీనికి సంబంధించిన తమ ఆక్షేపణలను లేక సూచనలను లిఖితపూర్వకముగ మద్రాసు కార్పొరేషను కమిషనరు గారికి I—8—1952 తేది లోపున తెలియజేయవచ్చును

షెడ్యూలు ఎగ్మూరు హారింగ్టన్ రోడ్డు డ్రాఫ్టు బ్రాకెట్ ప్లానింగ్ స్కీము

సరిహద్దులు
ఉత్తరం పూనమల్లి హైరోడ్డు
తూర్పు: సూర్నిబాల్స్ రోడ్డు
దక్షిణం హారింగ్టన్ రోడ్డు, కూనంది
పశ్చిమం కూనంది, పాత సిటీహద్దులు

సి నరసింహం,
కమిషనరు.

లాకాబిల్డింగ్సు, మద్రాసు, 2-6-52

ఋషి వ్యాలీ స్కూలు

120 మంది బాలురు, బాలికలకు గురుకులాశ్రమము 1952 జూన్ 16-వ తేదీన ఆరంభమగు నెమనుకు 8 సంవత్సరముల నుండి 10 సంవత్సరాలోపు వయసు బాల బాలికలు కొద్దిమంది ఎక్కువగ చేర్చుకొనబడెదరు

ఇంగ్లీషు మీడియంలోను, హిందీలోను మద్రాసు యస్ యస్ ఎల్ సి కి రికగ్నయిజు కాబడినది కేంబ్రిడ్జి స్కూలు సర్టిఫికెటుకు కూడ శిక్షణ ఇవ్వబడును చిన్నపిల్లలకు ప్రత్యేక వసతి, నర్సరీ స్కూలు

ఉత్తమమైన శీతోష్ణస్థితి, పల్లెటూరి వాతావరణము కెంగుళూరు నుండి 80 మైళ్ళు స్వంత పొలమున పండించిన ఆహారము, పాలు ఆరోగ్యము, విద్యలగురించి ఒక్కొక్క విషయమునకు ప్రత్యేక శ్రద్ధ పరమపైన ఫీజు

పాలుగు అణా స్టాంపులు పంపిన ప్రాస్పెక్టసు పంపబడును

యస్ జి పియర్స్ ప్రిన్సిపాల్
ఋషి వ్యాలీ పోస్టు, చిత్తూరు జిల్లా

గొంతు రాచుకొనుట, శైత్యజలుబు ఇన్ఫ్లూయెంజాకు

కేవలము కలిగించి

అంటువ్యాధులను నిర్మూలించు పెప్పు మీకు కావలెను

రుచిగానుండు పెప్పుమిళ్లను తప్పక వినియోగించండి పెప్పు అమోఘంగా పనిచేయును కమనముగూర్చి అంటువ్యాధులను నివారించి మీకు ఆనందం ఉత్సాహమునూ గొంతు రాపు, ఊపిరితిత్తులలోనికి పరాయణ పోవుకు పెప్పుమిళ్లను మింగుము కాపుకు తగ్గించి క్రిములను సంహరించును ఊపిరి భారాళముగా ఆడునట్లు చేయు.

PEPS
విషనివారకమగు గొంతు రొమ్ము మిళ్లను దగు జబులను గొంతురాచుకొనుట జాగ్రత్తయందు రొమ్ము పరిశీలించి యితర రొమ్ము ఊపిరితిత్తుల జబులను నిర్మూలించును

FPY 8

సిలోన్లు: బాదా అండ్ కో, సైదయ్యనాయక్ వీధి మద్రాసు

స్వామి సీతారాం సత్యాగ్రహం

కమ్యూనిస్టుపార్టీ వైఖరి

సికిందరాబాదు, జూన్ 7 రాష్ట్ర నిర్మాణానికై స్వామి సీతారాం పాటిస్తున్న సత్యాగ్రహంపట్ల కమ్యూనిస్టు పార్టీకి సానుభూతేకాని విద్వేషభావం లేదని స్టేట్సు కౌన్సిలు కమ్యూనిస్టు సభ్యుడు బద్దపున్నయ్యగారు నేడు పత్రికా విలేఖర్లతో మాట్లాడుతూ చెప్పారు "అయితే ఈ లక్ష్యసిద్ధికి వ్యక్తిగతంగానూ, లేదా ఒక చిన్న వర్గపురుషుల కంగానూ పోరాటం సాగించడంలో మాకు విశ్వాసం లేదు ఆంధ్ర జాతి జాతి యావత్తూ ఈ ఉద్యమంలోకి రావాలి ఈ సంగతి మనసులో పెట్టుకొనే ఆజాదు సేమ స్వామీజీకి విన్నపం చేసుకొన్నది అన్ని పార్టీల వారితోనూ కలిసి పోరైనంత త్వరలో ఒకసభ ఏర్పాటుచేయమని కోరాము అయితే స్వామీజీ అందుకు ఒప్పుకోలేదు ఇప్పటికైనా మించిపోయింది లేదు అన్ని పార్టీల వారినీ కూడగట్టుకొనివచ్చి, రాష్ట్ర సమస్యమీద ఒక సంఘటితి కృషి చేయడానికి స్వామీజీ సన్నాహపడితే బాగుంటుంది" అని ఆయన అన్నారు

ప్రవాసాంధ్రుల సానుభూతి

టిటాఘర్ (పశ్చిమ బెంగాల్), జూన్ 1 ఈ వుదయం తూతికత్రి నాథం, తూతికి భాగీరావు, అవసరాల పాపయ్య పంతులుగార్లు కొందరి మిత్రులతో కలసి కొన్ని సమాజములను, భజనమందిరములను, దర్శించి స్వామి సీతారాంగారి సత్యాగ్రహమునకు సంబంధించిన విషయములను, రాష్ట్ర అవశ్యకత, ప్రవాసాంధ్రుల కర్తవ్యమును గురించి చర్చించి రాత్రి శ్రీ నిరుపేద ఆంధ్రసేవాసంఘ మందిరములో శ్రీ బుక్కా లచ్చన్న గారి అధ్వర్యమున ఒక సమావేశము జరిగినది త్రినాథం, పంతులు, స్వాయంబంధిగార్లు ఆంధ్రరాష్ట్రఅవశ్యకతను గురించి రాష్ట్ర, రాష్ట్రేతరాంధ్రుల కర్తవ్యమును గురించియు మాట్లాడిరి శ్రీ స్వామి సీతారాంగారి సత్యాగ్రహమునకు సానుభూతిని తెల్పుచూ "ఆయన కార్యమునకు జయమిమ్ము" అని సభలోనివారు భగవంతుని, నిశ్శబ్దముగా 2 నిముషములు ప్రార్థించిరి

బుక్కా లచ్చన్నగారు ఈ వుద్యమంలో రాష్ట్రేతరాంధ్రులు అందరూ పాల్గొని ఒక తీర్మానం జారీ తరపున కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు అందచేయ విచ్చయించినట్లును, అందు కొరకు టుటాఘరులోని ఆంధ్రులకందరూ ఒక సభ జరిపి అందు, ఆంధ్ర రాష్ట్ర విషయములో ప్రవాసాంధ్రుల శ్రద్ధను, వుద్దేశమును గ్రహించిన బాగుండునని యు తెప్పిరి

మరుచటి రోజునుండి టుటాఘరులోని భజనమందిరములను, సమాజములను, పాఠశాలలను కలసి సత్యాగ్రహం చేయు విషయము మాట్లాడుటకుగాను అధ్యక్షులు తూతికత్రినాథం, అవసరాల పాపయ్యపంతులు, జనగ దండాశి, బుక్కా లచ్చన్న, తూతికి భాగీరావు, జైతిరణీరావుగార్లను కోరిరి

హైద్రాబాదులో దేవ్ కాలినడక యాత్ర

భూదానయజ్ఞ సందర్భంగా ఆగస్టు 25 నుంచి ఆరంభం

హైదరాబాదు, జూన్ 7 ఆచార్య వినోబా భావేగారు ఆరంభించిన భూదాన యజ్ఞసందర్భంగా మాజీకాంగ్రెసు కార్యదర్శి, సర్వసేవాసంఘ కార్యదర్శి అయిన కంకర్రావు దేవు గారు ఆగస్టు 25-వ తేదీ నుంచి హైదరాబాదు సంస్థానంలో కాలినడక యాత్ర చేయబోతున్నారు ఈ పర్యటన బహుశా ఒకసెల రోజులుపాటు సాగవచ్చు తాము మొట్టమొదటి నాందేడువెళ్లి, అక్కడ మరాట్వాడా కార్యకర్తలసభలో ప్రసంగింపనున్నామనీ, అటుపిమ్మట సేతీపర్యటన ఉపక్రమింపనున్నామనీ కేంద్రభూదాన సమితి సభ్యుడైన రామకృష్ణధూత్ గారికి వ్రాసిన ఒక లేఖలో ఆయన తెలియజేశారు.

ఆర్మూరుతాలూకా కళ్లుగీత పనివారల సంఘం

నిజామాబాదు, జూన్ 6 నిన్నటి దినం ఆర్మూరుతాలూకా కమ్మర పల్లిలో కళ్లుగీత పనివారల సమావేశం జరిగింది స్థానిక గౌడకులస్థులు, కళ్లుగీత పనివారు చాలామంది సభలో పాల్గొన్నారు కళ్లుగీతపనివారి స్థితిగతులను గురించి, ప్రస్తుతం వారి కర్తవ్యం గురించి యం ఏ రషీద్, రాజేశ్వరగౌడుగార్లు ఉపన్యసించారు వచ్చేనెల మొదటివారంలో ఆర్మూరులో మరోసభ జరుపుటకు సభవారు నిశ్చయించారు

పతంగల్లును కలవరపరచిన కరపత్రం

పరంగల్లు, జూన్ 7: పౌరసంఘం వారు నిన్నటిదినం జారీచేసిన ఒక కరపత్రం ఊళ్ళో చాలా కలవరం కలిగించింది పౌరసంఘం టిక్కెట్టుమీద గెలిచిన వారందరూ పి డి యస్ సభ్యులేనని ఆకరపత్రంలో తెల్పబడింది ఇది చాలామందికి చాలాఅందోళన కలిగిస్తున్నది అధ్యక్షుడ దయికి ఇద్దరి పేర్లు వినవస్తున్నాయి టి హయగ్రీవాచారి (కాంగ్రెసు) గారొకరు, ప్రతిపక్షాల తరపున అడివాల నరసింహారావుగారొకరు. (స్వ. వి)

సహకారోద్యమంపై హైద్రాబాదు శ్రద్ధ

సంఘ కార్యకలాపాల పరిశీలనకు సంఘ నియామకం

హైదరాబాదు, జూన్ 6: సంస్థానంలోని సహకార సంస్థల కార్యకలాపాలను పరిశీలించి, అవి మరింత వేడ్పుగా కొనసాగి ఉద్యమం విస్తరిల్లడానికి తగిన సలహాలు సూచించుటకై ఎక్కువమంది అనధికారులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచేయుటకు హైదరాబాదు ప్రభుత్వం నిశ్చయించింది దాని సభ్యులసంఖ్య అయిదుకు మించదు అధ్యక్షుడుగా ఒక అనధికారిని, కార్యదర్శిగా ఒక అధికారిని నియమిస్తారు మరి ఆరు వారాల్లోపల ఈ సంఘం ఏర్పాటవుతుంది సంస్థానంలో సహకారోద్యమాన్ని అభివృద్ధి పరచుటకున్న, దానిని గట్టిపునాదుల మీద నిలుపుటకున్న హైద్రాబాదు ప్రభుత్వం నాలా శ్రద్ధ పట్టిందని గ్రామ పున్నిర్మాణ, సహకార మంత్రి జీవీసింగుబేహాక్ గారు ఆంధ్ర పత్రిక విలేఖరితో చెప్పారు

ఏకకాలంలో నెలరోజుల రేషన్లు

హైదరాబాదు, జూన్ 6 హైదరాబాదు సికిందరాబాదు నగరాలలో కొనలెనసికోరే రేషనుకార్డు దారులకు నెలరోజుల రేషన్లు ఒక్కసారిగా ఇవ్వవచ్చునని హైదరాబాదు ప్రభుత్వం ఉత్తరువు చేసింది మామూలుగా వారంవారంగాని, పక్షాని కొకసారిగానికూడ తీసుకోవచ్చును. అది కార్డు దారుల యిష్టం నెలసరి జీతాలుతీసే నగరవాసుల సౌకర్యంకోసం యీ కొత్త నిర్ణయం చేసినట్లు సరఫరాల మంత్రి డాక్టరు యం చెన్నారెడ్డి గారు చెప్పారు

కొత్తగూడెం కార్మికసంఘ ఎన్నికల్లో గలాటా

కొత్తగూడెం, జూన్ 8 సింగరేణి బొగ్గుగనుల పనివారి యూనియన్ కేంద్ర కౌన్సిలుకు ప్రతినిధుల నెన్నుకొనుటకై నిన్నటిదినం బిర్లీ బొగ్గుగుంటలో జరిగిన ప్రాథమిక ఎన్నికల సందర్భంలో ఒక చిన్నదొమ్మి జరిగి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డట్లు తెలిసింది ఇంతిలోకే పోలీసువారు వచ్చి గలాటా సర్దివారు గాయపడినవారిని గనుల కాలూకు ఆసుపత్రిలో చేర్చారు

నిన్న ఉదయం బిర్లీ బొగ్గుగుంటలో జరిగిన చిన్న ప్రమాద ఫలితంగా 25 మంది గాయపడినవారు అందులో 18 గురి స్థితి చాలా ప్రమాదంగా ఉందట ఈ ప్రమాదానికి కారణ భూతుడని పోలీసులు గడుసు పుల్లారెడ్డి అనే ఇంజను డ్రైవరును కస్టడీలోకి తీసుకొన్నారు (స్వ వి)

హైద్రాబాదు ముఖ్యమంత్రికి గ్రామస్థుల మొరలు

హైద్రాబాదు, జూన్ 6 మహబూబునగరు జిల్లాలో కొన్ని వరద బాధిత ప్రాంతాలు చూచుకొని హైద్రాబాదు ముఖ్యమంత్రి బి రామకృష్ణరావుగారు ఇవాళ ముఖ్య పట్టణానికి తిరిగివచ్చారు పల్లెనత్తోటల్లా గ్రామస్థులు చెప్పుకొన్న మొరలను ముఖ్యమంత్రి సావధానంగావిన్నారు వారి కడగండ్లు తీర్చడానికి ప్రభుత్వం వెంటనే తగినచర్య తీసుకొంటుందని హామీయిచ్చారు

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఆర్థిక కార్యకర్తల సభ వైఖరి

హైదరాబాదు, జూన్ 6 ఉస్మానియా విశ్వవిద్యాలయ యాజమాన్యాన్ని తన చేతుల కిందికితీసుకొని, దాన్ని హిందీ విశ్వవిద్యాలయంగా చేసే విషయమై భారతప్రభుత్వం చేసిన నిర్ణయానికి హైదరాబాదు ఆర్థిక కార్యకర్తల మహాసభవారు ఇవాళ తమమహాసౌధం పెల్లడించారు ఉత్తర, దక్షిణ భారత దేశాలకు ఇతోధిక ఐక్యం సమకూర్చుటకు కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయంలో గట్టిగా ఉండడగునని కూడ వారు తెలియజేశారు ఆ మహాసభకు ఆర్య ప్రతినిధి సభ అధ్యక్షులను, హైదరాబాదు శాసనసభ సభ్యులన్ను అయిన నరేంద్రజీ అధ్యక్షత వహించారు యీ విశ్వవిద్యాలయ ప్రస్తుత వ్యవస్థలో యథా స్థితిని అలాగే కొనసాగించడానికి అవకాశాదులు చేస్తున్న కృషిని సభవారు కేంద్ర, హైద్రాబాదు ప్రభుత్వాల దృష్టికి తెచ్చారు యీ మార్పువల్ల ప్రాంతీయభాషల అభివృద్ధికి ఆటంకమేమీ ఉండబోదనికూడ వారన్నారు

సిర్పూరు పేపరు మిల్లుల మూసివేత

కొన్ని, సరంజామా దొరకని ఫలితం

హైదరాబాదు జూన్ 7 బొగ్గు, తక్కిన అవసర సరఫరాలు లేక సిర్పూరు పేపరు మిల్లులు ఈనెల 8 వ తేదీ నుంచి మూతపడినటుల సదరు మిల్లుల కార్మికసంఘ ఉపాధ్యక్షుడు శ్రీహరి గారు చెప్పారు కావలసిన సరఫరాలకోసమై మిల్లు నిర్వాహకులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవని ఆయన తన పత్రికా ప్రకటనలో అన్నారు ఈ సంగతి యీనాళ అధికారులకు తెలియజేయండి.

హైదాబాదులో మరి కొన్ని పశువైద్యశాలలు

అదనంగా 2 లక్షల రూ.ల మంజూరు

హైదరాబాదు, జూన్ 6 సంస్థానంలో మరికొన్ని పశువైద్యశాలలు కొత్తగా పెట్టుటకున్న, ఉన్నవాటికి అంబోతులను సమకూర్చి పెట్టుకున్న ప్రభుత్వం 2 లక్షల రూలు మంజూరుచేసినందున హైదరాబాదు గ్రామ పున్నిర్మాణ మంత్రి జీవీసింగు చౌహానుగారు ఇవాళ పత్రికా విలేఖర్ల గోష్ఠిలో వెల్లడించారు హైదరాబాదు పంచవర్ష ప్రణాళికలో ఈ పశువైద్య శాఖ కార్యకలాపాలని స్థిరపరుచుగానూ ఇదివరకేటేలా యించిన 8 లక్షల రూలు కాక ఇది అదనంగా యిచ్చిందనికూడా ఆయన అన్నారు ఈసాలలోనే తాలూకా ముఖ్యపట్టణాలలో ఇంచుమించు 15 పశు వైద్యశాలలు కొత్తగా ప్రారంభిస్తారనికూడ బేహాక్ గారు చెప్పారు

ఒరిస్సా గవర్నరు పదవి

సయ్యద్ ఫజ్లాలీ ప్రమాణ స్వీకరణము

భువనేశ్వర్, జూన్ 7 ఆసఫాలీ స్థానే ఒరిస్సా గవర్నరుగా నేడు సయ్యద్ ఫజ్లాలీ ప్రమాణం స్వీకరించారు ఒరిస్సా ప్రధానన్యాయమూర్తి శ్రీ బచ్చు జగన్నాథదాస్ గారు ఫజ్లాలీచేత ప్రమాణం చేయించారు ప్రమాణస్వీకరణా నంతరం రాష్ట్ర ఉన్నతాధికారులను, ఒరిస్సా ఎసెంబ్లీలోని వివిధ పార్టీ నాయకులను, ఇతర ప్రముఖ అనధికారులను గవర్నరుకు ఎరుక పరిచారు

సింహళ భారతీయ సత్యాగ్రహం

కొలంబో, జూన్ 6 సింహళ భారతీయులకు ప్రాతిపదిక హక్కులను సాధించిపెట్టే నిమిత్తం, సింహళ భారతీయ కాంగ్రెసు దీర్ఘకాలం పాటు సత్యాగ్రహం సాగించడానికి నిశ్చయించిందని, ఈవేళ యిక్కడ ప్రకటించబడింది, జూన్ లో భారతీయ కాంగ్రెసు నిర్వహించబోతున్న కార్యక్రమం ఇది —

ఒకటే జూన్ 9 వ తేదీన అనగా కొత్త పార్లమెంటు సమావేశం అయే రోజున కాంగ్రెసు ఆఫీసు నుంచి సత్యాగ్రహుల దళం ఒకటి పార్లమెంటు భవనానికి ఊరేగింపుగా వెళ్లి ప్రధానమంత్రికి పార్లమెంటు సభ్యులకు సింహళ భారతీయుల ఇక్కట్లగురించి నివేదిక సమర్పిస్తారు

రెండు, గవర్నరు జనరలు ప్రారంభోపన్యాసం మీద చర్చ జరుగుతున్నంతసేపు పార్లమెంటు భవనం వెలుపల స్వచ్ఛంద సేవకులు సత్యాగ్రహం జరుపుతారు

మూడు, ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయంవద్ద జరుగుతున్న సత్యాగ్రహం విరమించబడదు, నాయకులు స్వచ్ఛంద సేవకులు వంతుల ప్రకారం ఎడతెగకుండా నిరశనవ్రతం సాగిస్తూనే వుంటారు

భారతీయుల పౌరసత్వం హక్కు పౌరహక్కులకు సంబంధించిన శాసనాలను మార్పించటం అంటే అది ఏమంత సులభమైన విషయంకాదని కార్యవర్గం గుర్తించేవుంది, ఎన్ని కష్టాలకైనా ఓర్చి ఎంతకాలం అయినాసరే శ్రమించి ఈ లక్ష్యాన్ని సాధించి తీరాలన్నదే మా సంకల్పం అని కాంగ్రెసు కార్యవర్గం తన ప్రకటనలో స్పష్టంచేసింది సింహళ భారతీయ కాంగ్రెసు సత్యాగ్రహం ప్రారంభించి ఇప్పటికి నాలైన ఆరు రోజులు అయింది

బిచ్చగాని వద్దనుండి 100 రూ, అపహరణ

20 రోజుల్లో కూడబెట్టిన మొత్తం

న్యూఢిల్లీ, జూన్ 6 పాతఢిల్లీలో బల్లాలుధరించిన ముగ్గురు దొంగలునిన్న ఒక బిచ్చగాని వద్దనుండి 100 రూపాయలు అపహరించారు రాజధానిలో వున్న 20 రోజుల్లో తాను ఈ మొత్తాన్ని కూడబెట్టినట్లు బావా రామచందర్ అనే ఈ బిచ్చగాడు పోలీసులకు తెలిపాడు

జైప్రకాశ్ ఉపవాసదీక్ష

పాట్నా, జూన్ 6 జైప్రకాశ్ నారాయణ్ త్వరలోనే తాను 21 రోజులపాటు ఉపవాసదీక్ష ప్రారంభించబోతున్నట్లు నేడిక్కడ తెలియజేశారు పూనాలో జూన్ మధ్యభాగంనుంచి దీక్ష ప్రారంభిస్తానని ఆయన తెలియజేశారు

దీక్షకు కారణం అడగ్గా, తాను తన సహచరులతో సంప్రదించిన మీదట ఆవిషయం వెల్లడిస్తాననీ, మొత్తానికి అది ఆత్మపరిశుద్ధికోసం మాత్రం కాదనీ ఆయన అన్నారు

సమితి సర్వసభ్య సమావేశం

యునైటెడ్ నేషన్స్, జూన్ 6 సమితి సర్వసభ్య సమావేశం అక్టోబరు 14 వ ప్రారంభమౌతుంది సమితి కార్యదర్శి లీ ఈ విషయాన్ని నేడు ప్రకటించారు

Edited Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street, Madras.

భారతప్రభుత్వ విదేశాంగ విధానం

సుందరయ్యగారి ప్రసంగం

న్యూఢిల్లీ, జూన్ 6 బ్రిటన్ అమెరికాల అడుగుజాడలను అనుసరించకుండా ఇండియా స్వతంత్రమైన శాంతి విధానాన్ని అనుసరించి తట్టయితే, ప్రపంచ సంగ్రామ ప్రమాదం తప్పకుండా తొలగిపోగలదని కమ్యూనిస్టు నాయకుడు పి సుందరయ్యగారు ఈవేళ యిక్కడ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వర్ల్డ్ అఫైర్స్ వారి ఆధ్వర్యాన జరిగిన ఒక సమావేశంలో వుపన్యసిస్తూ అన్నారు

పండిట్ నెహ్రూ విదేశాంగ విధానంలోని కొన్ని అంశాలను ముఖ్యంగా చైనాపట్ల ఆయన ప్రదర్శిస్తున్న వైఖరిని కమ్యూనిస్టుపార్టీ హర్షిస్తోంది, కాని ఇండోచైనా, మలయా, ఇరాన్, ఈజిప్టుల విషయంలో ఆయన అవలంబిస్తున్న విధానం అంత స్వతంత్రమైనదని గాని పక్షరహితమైనదనిగాని అనేందుకు సావకాశం కన్పించటం లేదు ఇండియాలోని విదేశీ పెట్టుబడిని ప్రభుత్వం జప్తుచేసుకోవాలనీ, భూస్వాములకు నష్టపరిహారం ఇవ్వకుండా భూమిని జాతీయం చేయాలనీ ఆయన కోరారు

కాశ్మీర్‌లోకి సమితి ప్రతినిధులను వెళ్లనీకి అడుగుపెట్ట నివ్వకూడదు, షేక్ అబ్దుల్లా ప్రభుత్వం తన కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించుకుపోవడానికి అవకాశం కల్పించాలి

ఇతర రాష్ట్రాల విద్యార్థులను చేర్చుకోడానికి వసూలుచేసే ఋసుము రద్దుచేయాలని కేంద్ర విద్యా సలహా సంఘ సూచన

న్యూఢిల్లీ, జూన్ 6 'యితర రాష్ట్రాల విద్యార్థులను చేర్చుకోడానికి వసూలు చేసే 'కాపిటేషన్' ఋసుమును రద్దుచేయాలని కేంద్ర విద్యా సలహాసంఘం సూచించింది' అని విద్యా మంత్రి పాల్లమెంటరీ కార్యదర్శి శ్రీ కేశవదేవ్ మాలవ్యా నేడు ప్రజా సభవారికి తెలిపారు 'ఈ సలహాను చాలా రాష్ట్రాలు అంగీకరించాయి ఇంకా అంగీకరించని రాష్ట్రాల వారితో చర్చలు జరుగుతున్నవి' అని శ్రీ మాలవ్యాగారు అన్నారు

తటాకపునరుద్ధరణకార్యక్రమం

మదరాసు, జూన్ 6 తటాక పునరుద్ధరణ నిర్మాణములు చురుకుగా జరిగే నిమిత్తం పదివేలరూపాయల ఖర్చు మించని స్కీములను దేనికి దానిని చర్చించి తగినంత ఆర్థిక ప్రయోజనం కాకపోయినా అవసరమైనచోట పని పాట్లు కలిపించే యెడల మంజూరుకు లోబడి పనిప్రారంభించుటకు ఎగ్జిక్యూటివు ఇంజనీరుకు అధికారం ఇచ్చుటకు కలెక్టర్లకు ప్రభుత్వం అధికారమిచ్చింది అతి అర్జంటు కేసులలోతప్ప 10 వేలకు మించి రు 30 వేలకులోబడిన ఖర్చు అయ్యే స్కీములలో ఆహారోత్పత్తి కమిషనర్ మంజూరును ముందు గపొందవలసివుంటుంది ఈ అధికారం కంక్రింద తీసుకున్న కేసులన్నిటినీ మంజూరు నిమిత్తం రెండు వారాలలోపల ఆహారోత్పత్తి కమిషనర్‌కు తెలిపాలి

(1) భూమి నిఅక్వైరు చేసి తటాకములను ఏర్పాటుచేయుటకు, (2) హక్కులకు భంగంకలిగిందనీ, హక్కులను స్థిరపర్చవలసిందనీ గ్రామస్థులు కోరిన కేసులకు వర్తించదు

మంత్రి రంగారెడ్డిగారి వద్దకు రాయబారం

మద్రాసు, జూన్ 6 మద్రాసు ప్రభుత్వపబ్లిక్ వర్క్సుమంత్రి రంగారెడ్డిగారి వద్దకు తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు రైతుసంఘం కార్యదర్శి శ్రీ రావు అచ్చయ్యారావు, పిఠాపురం తాలూకా కాంగ్రెసు కార్యదర్శి యిళ్ల సూర్యనారాయణగారలు వెళ్లి ఏలేరు ప్రాజెక్టు నిర్మాణ అవశ్యకతనుగూర్చి ఒక విజ్ఞప్తిని పెక్షేరియట్‌లో సమర్పించారు మంత్రిగారు సావధానంగా విన్నారు

శ్రీ అచ్చయ్యారావుగారు ఉప్పాడ-కొత్తపల్లి మిడిల్ స్కూళ్ల స్థాపనను గూర్చి విద్యాశాఖాధికారులను చూశారు ఈ విషయంలో వారు తగుచర్య తీసుకుంటామన్నారు

డా॥ యం వి కృష్ణారావుగారు

మదరాసు, జూన్ 6 విద్యామంత్రి డా॥ యం వి కృష్ణారావుగారు 10 తేదీన కాకినాడలో తూర్పుగోదావరి జిల్లా లేబరు స్కూలు టీచర్ల వార్షిక సమావేశమును ప్రారంభించుటకు 9 తేదీ రాత్రి కలకత్తా మెయిల్లో పామర్రు కోట దాటుతున్నారు మారిజక్ హాస్టళ్లను గవర్నమెంటు ట్రయినింగు స్కూలును తనిఖీచేసి 11 వ తేదీన బయలుదేరి 12 ఉదయానికి మదరాసు చేరుతారు

చెరీలు, గూడెములు అభివృద్ధి నిమిత్తం ప్రజలనుండి రూ 50 లక్షలు అప్పుచేయుటగూర్చి పరిశీలించుటకు మేయరు యీనెల 21 తే ఇన్సూరెన్సు కంపెనీలు, బ్యాంకులు, బ్రోకర్ల ప్రతినిధుల సమావేశం జరుపుతున్నారు ఈసమావేశంలో రెండవ దఫా అప్పు చేయుట గూర్చి యిష్టాగోష్ఠిగ చర్చిస్తారు

తెనాలి తాలూకా హైస్కూలు పూర్వవిద్యార్థి సంఘవార్షిక సమావేశము ఈ 15 వ జరుగును

పారిశ్రామికకార్మికులకు వైద్యసౌకర్యాలు

నగరంలో పరిశీలక కేంద్ర స్థాపన

మద్రాసు, జూన్ 7 "కార్మికులకు తగిన వైద్యసౌకర్యాలు కల్పించడంలో పారిశ్రామిక సంస్థలకుచెందిన వైద్యులకు గరుతరమైన బాధ్యత ఉన్నది వారు చాల ప్రధానమైన పాత్ర వహించవలసి ఉన్న"దని మద్రాసు పరిశ్రమలు కార్మికశాఖల మంత్రి డాక్టర్ యం కృష్ణారావుగారు గత సాయంకాలం చెప్పారు చింతాద్రిపేటలోని సింప్సన్స్ వెల్ ఫేర్ కేంద్రంలో ఇండియా ఇండస్ట్రియల్ మెడికల్ స్టడీ సొసైటి మద్రాసు బ్రాంచికి ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పైవిధంగా చెప్పారు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఎ బి పెట్టి అధ్యక్షత వహించారు

అల్పాహారవిందు ముగిసిన తరవాత వెల్ ఫేర్ సెంటర్ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎ దైవసహాయం సమాగతులకు స్వాగత మిచ్చారు

ఇండస్ట్రియల్ మెడికల్ స్టడీ సొసైటి మద్రాసు బ్రాంచిలక్ష్యాలు వివరిస్తూ డాక్టర్ సి కె రామచంద్రన్ ఇలా చెప్పారు - "పారిశ్రామిక సంస్థలలో పరిస్థితులు, కార్మికుల జీవిత పరిస్థితులు అభివృద్ధి పరచడంవల్ల కార్మికులకు శారీరకంగాను, మానసికంగాను స్వాస్థ్యం లభిస్తుంది తద్వారా వారికి శక్తి ఇనుమడించి వారు ఎక్కువ పనిచేయ గలుగుతారు కార్మికుల దృక్పథంకూడా తదనుగుణంగా నే మార్పు చెందుతుంది ఈ విధంగా కార్మికుల స్వాస్థ్యం పెంపొందించి, వారి జీవిత పరిస్థితులు అభివృద్ధి పరచడమేకాక ఉత్పత్తి పెంపొందించడంకూడా పారిశ్రామిక సంస్థలలోని వైద్యుల లక్ష్యం 1948 జూలైలో పారిశ్రామిక సంస్థలకుచెందిన వైద్యులు జమ్‌షెడ్ పూరులో సమావేశమై ఒక సంఘం స్థాపించారు వైద్యులేకాక పరిశ్రమల యజమానులు కూడా ఈ కార్యక్రమానికి తోడ్పడవలసిఉన్నది కార్మికుల ప్రభుత్వ భీమావిధానం చెన్న రాష్ట్రంలో కూడా అమలులోనికి వచ్చినప్పుడు దానిని ఆచరణలోనికి తీసుకొనిరావడంలో ఈసంఘం కూడా తోడ్పడగలదు కార్మికులకు తరచుగా వచ్చే రకాల రోగాల కారణాలు తెలుసుకొనడము, వాటి చికిత్సకు నివారణకు కృషిచేయడము ఈ సొసైటీ లక్ష్యం"

మద్రాసు బ్రాంచికి ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ యం కృష్ణారావుగారు ఇలా చెప్పారు -"నేను భారతీయ వైద్య అధ్యక్షుడుగా ఉన్నప్పుడు పారిశ్రామిక సంస్థలలోని వైద్యుల సమస్యలు పరిశీలించడానికి కొంత కృషి చేశాము. అప్పట్లో కొన్ని తీర్మానాలు కూడా చేసి, వాటిని తత్సంబంధమైన అధికారులకు పంపడం జరిగినది ఇట్టి రంగాలలో ఏదైనా సాధించడానికి కొంతకాలం పట్టుతుంది ఈ సొసైటి స్థాపన దానికిదోహదమిస్తుంది దేశంలో పరిశ్రమలు పెరుగుతున్నవి కార్మికుల ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యం హెచ్చినది ఈ కృషి అంతిమంగా పరిశ్రమల అభివృద్ధికి దారితీస్తుంది

"పారిశ్రామిక కార్మికులకు వచ్చే రకాల రోగాల కారణాలు తెలుసుకుని వాటి నివారణకు, కార్మికులకు తగిన రక్షణ కల్పించడానికి ఈసొసైటీ తగిన సూచనలు చేయాలి ప్రథమచికిత్స, జాగరూకతలవంటి విషయాలు కార్మికులకు బోధించ వలసిఉన్నది అవసరమైన సందర్భాలలో కార్మికులను ఆస్పత్రులకు చేర్చడానికి తగిన సౌకర్యాలు కల్పించాలి పారిశ్రామిక సంస్థ లన్నిటిలో వైద్యులను నియమించడంవల్ల కార్మికుల స్థైర్యస్థయిర్యాలు ఇనుమడిస్తవి ఇదేవిధంగా పనిచేటి పరిస్థితులు, వేతనాల తగాదాల పరిష్కారం, అప్పుడప్పుడు వైద్యపరీక్ష ఆరోగ